ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 17, జులై 2026 16 పేజీలు




# ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తాం

2వ పేజీలో...



## ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను పుష్కలంగా అందిస్తాం

## సీతమ్మసాగర్-సీతారామ ప్రాజెక్టులను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి, మంత్రులు, పొంగులేటి ఉత్తమ్

**అశ్వాపురం, ప్రభాతవార్త జూలై 16;** అశ్వాపురం మండలంలోని సీతమ్మ సాగర్,సీతారామ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం నీటిపారుదల శాఖ అధికారులు మ్యాప్‌లు, సాంకేతిక నమూనాల ద్వారా బ్యారేజ్, పంప్‌హౌస్‌లు, కాలువలు, విద్యుత్ అనుసంధానం, పంపింగ్ వ్యవస్థ, ఆయకట్టు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనులు, అవసరమైన నిధులు తదితర అంశాలను మంత్రులకు వివరించారు.





2వ పేజీలో...

# ఇనుప రాడ్ల మాయంతో.. మాకేం సంబంధం లేదు

అంటే స్టీల్ దారిమళ్ళిందని పరోక్ష అంగీకారమేనా

రూ.లక్షల విలువైన సిమెంటునీ దొంగిలించారని ప్రచారం

సీతారామాలిఫ్ట్ లో మళ్ళీ అవినీతి ఆరోపణలు

అనుమానాలు రేకెత్తిస్తున్న ఇరిగేషన్ వ్యవహారశైలి

పోలీస్ ఫిర్యాదు ఎందుకు చేయలేదు

రికవరీ తక్కువ చూపడంలో ఆంతర్యమేమి

చీకటి బజారుకు చేరిన సరుకు అసలెక్కడిది

అవసరమున్నంతవరకే సైట్‌లో దింపుతారు కదా

బయటికి రాని అక్రమాలు ఇంకెన్నో

### సీతారామా లిఫ్ట్ డిఇఇ రవికుమార్ వింత ప్రకటన

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ నాణ్యతపై తరచూ అనేక ఆరోపణలు తెరమీదికొస్తున్నాయి. ఈ క్రమంలోనే "3 వ పంప్‌హౌస్" పరిధిలో రూ.లక్షల విలువైన సింమెంట్, స్టీల్ నిల్వలు "సైట్‌నుంచి" చీకటి బజారుకి చేరినట్లు వస్తున్న వార్తలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. ఎంతవరకూ నిజమో తెలియదు గానీ.,65టన్నుల ఇనుము.,ఏకంగా 6500 సిమెంట్ బస్తాలు మటుమాయమైపోయినట్లు గురువారం నాడు ఒక పత్రిక వెల్లడించింది. మెయిన్ కాంట్రాక్టర్ "ఆర్కోడ్" కంపెనీ వారో.,సబ్ కాంట్రాక్టరో.,లేదా సంపూర్ణపర్యవేక్షణా బాధ్యతలు నిర్వర్తించాల్సిన గురుతర బాధ్యతగల "ఇరిగేషన్ ఇంజనీర్లో" మాత్రమే పై సంఖ్యని అధికారికంగా ధృవీకరించనంతదాకా అది కేవలం నిరాధార అనుమానంగానే ఉంటుంది. ఐతే ఈ సంఘటన వెనుక జరిగిన..జరుగుతున్న తంతుని ఒక్కసారి గమనిస్తే అధికార్ల..కాంట్రాక్టర్ల ప్రవర్తన అవినీతి అనుమానాలను మరింత పెంచుతున్నది. అదెలాగో పరిశీలిద్దాం.



2వ పేజీలో...

# ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసిన బీఆర్ఎస్

సీతారామప్రాజెక్టు భూసేకరణ కు రూ 135 కోట్లు నిధులు విడుదల చేస్తాం

సీతారామ ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం.. డిప్యూటీ సీఎం భట్టి...

యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం,

**సత్తుపల్లి, జూలై 16, ప్రభాతవార్త**

ప్రాజెక్టుల పేరుతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అంచనాలు పెంచి ప్రజాధనాన్ని లూటీ చేశారే తప్ప ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేసి చేసిన పాపాన పోలేదని గత ప్రభుత్వ తీరుపై డిప్యూటీ సీఎం మల్లు బట్టు విక్రమార్క ధ్వజమెత్తారు.సీతారామ ఎత్తిపోతల పథకం పనులనుయుద్ధప్రాతిపదికన పూర్తి చేసి తీరుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుతో గురువారం సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామాన్ని సందర్శించి సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న యాతాలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం అధికారులతో సీతారామ ప్రాజెక్టు సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, పనులపురోగతి,భూసేకరణ,

# ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లను త్వరితగతిన పూర్తి చేస్తాం

## మొదటి పేజీ తరువాయి..

మొదటి పేజీ తరువాయి..

### గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని సాధ్యమైనంత మేర పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో గ్రావిటీ ద్వారా, అవసరమైన చోట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని తరలించేలా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు.జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు రూ.1,640 కోట్లతో రెండు లక్షల ఎకరాలకు, ఇందిరా సాగర్ ప్రాజెక్టు రూ.1,680 కోట్లతో మరో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించబడినట్లు తెలిపారు. మొత్తం సుమారు రూ.3,500 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళిక రూపొందించ బడిందన్నారు.రాష్ట్ర విభజనకు ముందు ఈ రెండు ప్రాజెక్టులపై సుమారు రూ.2,000 కోట్ల వరకు వ్యయం జరిగిందని, మిగిలిన పనులకు సుమారు రూ.1,505 కోట్లు అవసరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. అనంతర కాలంలో ప్రాజెక్టు పునఃరూపకల్పనతో అంచనా వ్యయం సుమారు రూ.24 వేల కోట్లకు పెరిగిందని, ఇప్పటికే రూ.7,500-8,000 కోట్ల వరకు వ్యయం జరిగినట్లు వివరించారు.ప్రస్తుతం భారీ ప్రజాధనం ఇప్పటికే వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీతమ్మసాగర్, సీతారామ,దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థలను సమన్వయం చేసి గోదావరి జలాలను గరిష్టంగా వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నెలా పనుల పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన నిధులు విడుదల చేసి ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

### సీతారామ ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టు అని అన్నారు.ఇప్పటికే ప్రాజెక్టుపై గణనీయమైన ప్రజాధనం వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందన్నారు.రాష్ట్రంలో ఇరిగేషన్ రంగంపై గతంలో సుమారు రూ.1.81 లక్షల కోట్లకు పైగా వ్యయం జరిగినప్పటికీ అనేక ప్రాజెక్టులు ఇంకా వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై సుమారు రూ.27,500 కోట్లు వ్యయం జరిగినట్లు తెలిపారు . ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలకు సంబంధించి జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (ఎన్ డి ఎస్ ఏ), కేంద్ర జల సంఘం (సి డబ్ల్యూ సి) సూచనల మేరకు సాంకేతిక పరీక్షలు,భూగర్భ పరిశీలనలు, నిర్మాణ భద్రతా అధ్యయనాలు కొనసాగుతున్నాయని తెలిపారు.నిపుణుల నివేదికల ఆధారంగా అవసరమైన పునరుద్ధరణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల భద్రత, నిర్మాణ నాణ్యత, నీటి నిల్వ సామర్థ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని నిర్ణయాలు శాస్త్రీయ ప్రమాణాల ఆధారంగానే తీసుకుంటున్నామని వివరించారు. సీతారామ ప్రాజెక్టులోని పంప్‌హౌస్‌లు, బ్యారేజ్, కాలువలు, విద్యుత్ అనుసంధానం, పంపింగ్ వ్యవస్థల నిర్మాణాన్ని వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం పండించి రైతుల ఖాతాల్లో రూ.80 వేల కోట్లకు పైగా రైతులకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు . ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందంజలోనిలిచిందన్నారు. సీతమ్మసాగర్-సీతారామ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ పై ఉన్న న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకొని త్వరితగ తిన పనులు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి జిల్లా లో గోదావరి జలాలను వినియోగించే విధంగా అదేవిధంగా ఇల్లందు నియోజకవర్గంలో కూడా నీరు అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

### ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందిస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుకు అవసరమైన ఎలక్ట్రికల్, మెకానికల్ తదితర పనుల కోసం సుమారు రూ.1,000 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు .గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలిసిపోకుండా పంపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి నీటి వినియోగాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతం చేస్తున్నామని, అవసరమైన చోట అదనపు నిధులు కూడా విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని అన్నారు.

### భూ సంబంధితమైన అంశాలను,త్వరితగతిన పరిష్కరిస్తున్నాం:జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లా డుతూ ప్రాజెక్టు పనుల ప్రస్తుత పురోగతి, భూసేకరణ, పునరావాసం, విద్యుత్ అనుసంధానం, అనుబంధ మౌలిక సదుపాయాల కల్పన, శాఖల మధ్య సమన్వ యంపై మంత్రులకు వివరించారు. ప్రాజెక్టు పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు, భూ సంబంధిత అంశాలను వేగవంతంగా పరిష్కరిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అంది స్తోందని తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, శాఖల సమన్వయంతో పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు వివరించారు. అనంతరం మంత్రులు మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిన పాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,వైరా శాసనసభ్యులు రామ దాసు నాయక్,ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, నీటిపారుదల శాఖ అధికారులు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతదితరులు పాల్గొన్నారు.

# ఇనుపరాడ్ల మాయంతో మాకేం సంబంధం లేదు

## మొదటి పేజీ తరువాయి..

### ఇనుపరాడ్ల మాయంతో మాకేం సంబంధం లేదు :డిఇఇ రవికుమార్

కమలాపురం పంప్‌హౌస్ డిఇఇ రవికుమార్ ఈనెల 14 వ తేదీన ఒక ప్రెస్‌నోట్ విడుదల చేశారు. దాన్లోని 4 వ పారాలో ఆయన ఇలా చెప్పారు. “పనుల కు వినియోగించే ఇనుపరాడ్లు మాయం అయిన విషయంలో తమకు ఎటువంటి సంబంధం లేదు. ఇది కాంట్రాక్టర్ల అంతర్గత విషయం”. అక్షరాలా రవికుమార్ ఇదే పదాలు వాడారు. ఇక్కడే ఇరిగేషన్ నిలువునా ఇరుక్కుపోయింది. ఎందుకంటే., “ఇనుపరాడ్ల మాయంతో తమకు సంబంధంలేదని” ఆయన అన్నారంటే ఇందులో రెండు రకాల అర్థాలు వచ్చాయి. మొదటిదేమో “ఇనుపరాడ్లు మాయం అయినట్లు ఆయన అంగీకరించినట్లే”. “తమకు సంబంధం లేదంటే..మరెవరో నేరుగా బాధ్యులని” డిఇఇ ప్రత్యక్షంగా చెప్పినట్లే”. అంటే సైట్‌లో జరిగే ఇలాంటి అక్రమాలకు ఇరిగేషన్ బాధ్యత వహించదా. పర్యవేక్షణ చేయదా. తమకేం సంబంధం లేదని ఒక్కమాటతో తప్పుకుంటే సరిపోతుందా. ఇదంత ఆషామాషీ వ్యవహారమా. వేల కోట్ల నిధులతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఓ మహా యజ్ఞం. డిఇఇ స్థాయి అధికారి ఇంత తేలిగ్గా తీసుకున్నారంటే అసలు ఏమనాలి. అంతేకాదు ఈయన ఇచ్చిన రెండవ స్టేట్‌మెంట్‌పై కూడా అనుమానాలుపుడుతున్నాయి. ఇది కాంట్రాక్టర్ల అంతర్గత వ్యవహారమన్నారు. ఈ వాంగ్మూలం సుదీర్ఘ చర్చకు దారితీస్తున్నది.

### అసలు అధికారిక కాంట్రాక్టర్లెందరు

“కాంట్రాక్టర్ల అంతర్గత వ్యవహారమని” డిఇఇ రవికుమార్ అన్నారు. అంటే ఒకరికన్నా ఎక్కువమంది పంప్‌హౌస్‌లో కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారని ఆయనే చెప్పేశారు. ఇందులో అధికారికంగా టెండర్ దక్కించుకు న్నదెవరు., అనధికారులెందరు. అనేది ఇరిగేషన్ వారు స్పష్టమైన వివరణ ఇవ్వాలి. ఎందుకంటే తెలంగాణా ఇరిగేషన్ ఏక్ట్ ప్రకారం చూస్తే “సబ్‌కాంట్రాక్టర్ వ్యవస్థ” ఇల్లీగల్ కాకపోయినా.,“ఇటీజ్‌హైలీ రిస్ట్రిక్టెడ్, స్ట్రిక్ట్‌లీ రెగ్యులేటెడ్,అండ్ కండిషనల్” అని నిర్దేశింపబడింది. జీఓ ఎంఎస్ నెంబర్: 94 ప్రకారం ప్రధాన కాంట్రాక్టర్ ఎవరైతో ఉంటారో వారు ఇతరులకు ఆ బాధ్యత పూర్తిగానో లేదా పాక్షికంగానో అనధికారి కంగా బదలాయించడం చేయకూడదు. ఏదేని పరిస్థితుల్లో ప్రధాన కాంట్రాక్టర్ సబ్‌కాంట్రాక్టర్‌ని పెట్టుకోవాలంటే.. ముందుగా ఈ విషయాన్ని ఇరిగేషన్ ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసి.,వారి అప్రూవల్ పొందాల్సి ఉంటుంది. ఈ రూల్స్ గురించి చెప్పాలంటే చాలా ఉన్నాయి. అందువల్ల డిఇఇ రవికుమార్ అన్నట్లుగా ఇంతకీ ప్రధాన కాంట్రాక్టర్ (ప్రైమ్ కాంట్రాక్టర్) కాకుండా ఇతర సబ్ కాంట్రాక్టర్లెవరు.,వారికి ఇక్కడ అధికారిక అనుమతులున్నాయా అనేది ముందుగా తేలాల్సిన ప్రధాన అంశం. నిజంగా అప్రూవల్స్ ఉంటేమాత్రం అందులో తప్పుపట్టేది ఏమీ ఉండదు. చూద్దాం ఏం చెబుతారో. అవుననో కాదనో ఏదో ఒకటి చెప్పాల్సిందే.

### అక్రమం నిజమేనా

డిఇఇ స్టేట్‌మెంట్‌తో సీతారామా 3 వ పంప్‌హౌస్ సైట్‌నుంచి స్టీల్ సిమెంట్ మాయమైందనేది ప్రాథమికంగా రూఢీ అవుతున్నది. ప్రధాన కాంట్రాక్టర్ పోలీస్‌లకిచ్చిన మౌఖిక ఫిర్యాదుతో తీగ కదిలి.,“రాజుపేట” లో కొంతసరుకు రికవరీ అయినట్లు చెబుతున్నారు. అసలు పోయిందెంత ఇంతకీ దొరికిందెంత. కట్టుదిట్టమైన భద్రత ఉన్న ఈ సైట్‌నుంచి దొంగతనం జరగాలంటే ఇందుకు ఎవరో ఇంటిదొంగలే సహకరించి ఉండాలి. ఇందులో అత్యంత చర్చనీయాంశమైనది ఏమంటే., సైట్‌లో స్టీల్ గానీ., సిమెంట్‌గానీ ఎంత కావాలో అంతే తెచ్చుకుంటారు. దొంగతనం చేయడానికి అక్కడేమీ వాస్తవంగా మిగలకూడదు. కానీ మిగిలిందంటే ఇప్పటికే పూర్తిచేసిన “సివిల్ పనుల్లో నాణ్యతని చంపేసయినా ఉండాలి.,లేదా అవసరానికి మించిన తప్పుడు ఎస్టిమేషన్లయినా వేసి ఉండాలి”. కేవలం ఇదే అంశంమీద రెపటినుంచీ ప్రభాతవార్త వరుస కథనాలను అందించనున్నది. తమకు లిఖితపూర్వక ఫిర్యాదు ఇవ్వనందున కేసు కట్టలేదని ముల్కలపల్లి ఎస్ఐ మధుప్రసాద్ ఒక పత్రికకు చెప్పారు. నిజమే కదా., కంప్లయింట్ ఎందుకు ఇవ్వలేదు. ఇందులో కాంట్రాక్టర్లకు, ఇంజనీర్లకు ఎందుకు భయం. ఇదేమీ వారి సొంత సొత్తుకాదు. ప్రజాధనం కదా. దీనిపై ఉన్నతస్థాయి విచారణ జరిపి.,అసలు ప్రైమ్ కాంట్రాక్టర్లెవరు. ,సబ్‌కాం ట్రాక్టర్లకు అప్రూవల్ ఉన్నదా.,సివిల్ వర్కుల్లోని నాణ్యత సంగతేంటి.,అనే అంశాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

### నాణ్యతలో రాజీ పడేది లేదు : ఏఈ లక్ష్మయ్య

దీనిపై ఏఈ లక్ష్మయ్యని కొందరు పత్రికల వారు వివరణ కోరగా పనుల విషయంలో రాజీ పడేది లేదని ఇప్పటికే క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించడం జరిగింది అన్నారు. సబ్ కాంట్రాక్టుల విషయంలో మెటీరియల్ వాళ్లే తెచ్చుకుంటారని నిర్ణీత నిబంధనల ప్రకారం అక్కడ పని జరిగిందా లేదా అని చూసిన తర్వాతే బిల్లులు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసిన బిఆర్ఎస్

## మొదటి పేజీ తరువాయి..

నిధుల విడుదల, నిర్మాణ వేగం, పెండింగ్ అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూదివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించేందుకు ఇందిరమ్మ సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులు రూపొందించారని, కేవలం రూ.1,500 కోట్లతో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం వాటిని పక్కనపెట్టి సీతారామ ప్రాజెక్టునుతీసుకొచ్చిందన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ విషయాన్ని అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినాపట్టించుకోలేదని, దాదాపు రూ.8,500 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా అదనపు ఆయకట్టు తీసుకురాలేదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టులో గతంలో కొన్ని పొరపాట్లు జరిగినప్పటికీ ప్రస్తుతంరైతులకుప్రయోజనం చేకూరేలా దానిని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 100 కోట్లతో కొత్తగా రాజీవ్ లింక్ కెనాల్‌ను మంజూరు చేసి రికార్డు సమయంలో పూర్తి చేసి వైరా రిజర్వాయర్‌కు అను సంధానం చేశామని తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌కు సాగునీరు తరలించేందుకు జూలూరుపాడు టన్నెల్ పనులను మంజూరు చేశామని, మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ పనులను కూడా చేపట్టామని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ.1,000 కోట్ల బిల్లులు విడుదల చేసిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండేందుకే హైదరాబాద్‌లో మాత్రమే సమీక్షలు నిర్వహించకుండా నేరుగా ప్రాజెక్టులవద్దకేవచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఇక్కడేసమీక్షలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం బట్టిచెప్పారు.సీతారామ ప్రాజెక్టు భూసేకరణ కోసం వెంటనే రూ.135 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించామని, అవసరమైన బిల్లులు సిద్ధం చేసి టోకెన్లు వెంటనే పంపాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లను డిప్యూటీ సీఎం బట్టిఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను అత్యంత ప్రాధాన్య తతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచిం చారు. పనులను వేగంగా పూర్తి చేస్తున్న నిర్మాణ సంస్థల నుప్రోత్స హించేలా ఎప్పటికప్పుడు బిల్లులు క్లియర్చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్లు భూసేకరణ పనులు పూర్తి చేయాలి. మంత్రిఉత్తమ్‌నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు ఇతర నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ నిధుల వివరాలను ప్రత్యేక నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సీతారామ,సీతమ్మసాగర్‌తో పాటు గోదావరిపై పెండింగ్‌లో ఉన్న దేవాదుల ప్రాజెక్టును కూడా పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందిస్తామని తెలిపారు.జూలై నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మహారాష్ట్ర ప్రభుత్వంతో తుమ్మిడి హట్టి ప్రాజెక్టుపై చర్చలు జరిపి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహితచేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఎటువంటి బేషజాలకు పోకుండా గత పాలకులు నిలిపివేసిన సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తోందన్నారు.

ప్రస్తుతం సీతారామ ఎత్తిపోతల పథకంద్వారానాగార్జునసాగర్ ప్రాజెక్టు, వైరాలంకసాగర్ ప్రాజెక్టు, మైనర్ ఇరిగేషన్ పరిధిలో సాధ్యమైనంత మేరకు ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా కరువు కాలంలో కూడా 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తున్నామని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టునుఉద్దేశపూర్వకంగా నిలిపివేయలేదని స్పష్టం చేసిన మంత్రి, గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులను డిజైన్ మార్పుల పేరుతో తాత్సారం చేయకుండా వేగంగా పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ ఆర్ రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి అశ్వరావుపేట ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందవిజయకుమార్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎన్పిడిసిఎల్ డైరెక్టర్ వి. మోహన్ రావు, ఇరిగే షన్ సిఈ లు శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈయుగంధర్ రావు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి, డిపిఓ రాంబాబు, సీపీవో శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాష, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు ,మహమ్మద్ కమల్ పాషా, నాయకులువివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు,

**రిమాండ్ కు తరలింపు కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్**

కామేపల్లి, జూలై 16 (ప్రభాతవార్త):

విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్ గురువారం తెలిపారు.బుధవారం రాత్రి గోవింద్రాల బంజర కు చెందిన మహిళ డయల్ 100 కు ఫోన్ చేయగా కామేపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు సంపత్,కిరణ్ అక్కడికి వెళ్లడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలో అక్కడ గొడవ చేస్తున్న గోవింద్రాల గ్రామానికి చెందిన అజ్మీరా నరేష్ అనే వ్యక్తి అక్కడ కు వెళ్లిన కానిస్టేబుల్ పై దురుసుగా ప్రవర్తించి చేయిచేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సంఘటనపై కానిస్టేబుల్ సంపత్ ఫిర్యాదు చేయగా దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపా రు.విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరైనా దాడికి పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు.




# రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో పతకాలు

**సాధించిన కానిస్టేబుల్ ను అభినందించిన పోలీస్ కమిషనర్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మూడు పతకాలు సాధించిన ఏఆర్ కానిస్టేబుల్ పిల్లి రాజు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. హైదరాబాద్ లో జూలై 7 నుంచి 9 వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్- 2026లో పిల్లి రాజు, వుషూ - స్వర్ణ పతకం రెజ్లింగ్ - రజత పతకం, కెనెకెన్ సిలాట్ - కాంస్య పతకాలు సాధించారు.అదేవిధంగా జూలై 12న కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కెజిఫ్ )లో నిర్వహించిన కెజిఫ్ అల్ట్రా గోల్డ్ రన్ 70కీను 9గంటల 31నిముషాలు 31సెకండ్ ల లో విజయవంతంగా పూర్తి చేశారు.



# మాతా-శిశు కేంద్రంలో అమానవీయ ఘటన... ;;

**పురిటి నొప్పులతో విలవిల్లాడిన గర్భిణి... పట్టించుకోని సిబ్బంది..?**

**నిల్చున్న చోటే ప్రసవం..**

**కిందపడిన నవజాత శిశువుకు గాయాలు**

**10 నిమిషాలైనా ఎవరూ రాలేదు అంటూ కుటుంబ సభ్యుల ఆవేదన**

**ఆస్పత్రిలో కలకలం.. పోలీసుల విచారణ**

కొత్తగూడెం, జూలై 16 (ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మాతా-శిశు కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. ప్రసవం కోసం ఆస్పత్రికి వచ్చిన ఓ గర్భిణి మహిళను వైద్య సిబ్బంది సకాలంలో పట్టించుకోకపోవడంతో, పురిటి నొప్పులు తీవ్రరూపం దాల్చి ఆమె నిల్చున్న చోటే ప్రసవించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రసవ సమయంలో నవజాత శిశువు ఎత్తు నుంచి నేలపై పడిపోవడంతో తీవ్ర గాయాలపాలైనట్లు సమాచారం. బిడ్డ పుట్టిన తర్వాత కూడా సుమారు పది నిమిషాల పాటు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఎవరూ అక్కడికి రాలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.పురిటి నొప్పులతో విలవిల్లాడిన గర్భిణి... పట్టించుకోని సిబ్బంది..?ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన ఇతర గర్భిణులు, వారి బంధువులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇలాంటి నిర్లక్ష్యం ఎలా జరుగుతుందని వారు ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టారు. అయితే వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానాలు ఇచ్చినట్లు అక్కడున్న వారు ఆరోపించారు. ఈ ఘటనపై ఆస్పత్రి వర్గాల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.సమగ్ర విచారణ చేయాలని ప్రజల డిమాండ్మాతా-శిశు కేంద్రంలో జరిగిన ఈ ఘటన వైద్య సేవలపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. అత్యవసర పరిస్థితుల్లో కూడా గర్భిణికి సకాలంలో వైద్యం అందకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే సర్కార్ దవాఖానలపై ప్రజల్లో నమ్మకం పోతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి.

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ వద్ద గురువారం స్కూటీ మీద వెళ్తున్న మహిళలను వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందింది. ఖమ్మం నగరం లోని అజీజ్ గల్లీ కు చెందిన న్యూఎరా స్కూల్లో హిందీటీచర్ గా పని చేస్తున్నటువంటి షే. రెహానా (35) తన ఇంటి వద్ద నుండి స్కూటీపై వస్తుండగా ఖమ్మం పాత బస్టాండ్ కాంగ్రెస్ ఆఫీస్ వద్దకు వచ్చేసరికి వెనుక నుండి ఆర్టీసీ బస్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి వెనుక నుండి రెహానా ను ఢీకొనడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే చనిపోయినది. అట్టి విషయంపై ఆమె భర్త అయినా ఎండి అజీముద్దీన్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు ఖమ్మం టూ టౌన్ పోలీసులు తెలిపారు.అట్టి బస్సు ఖమ్మం డిపోకు చెందినది. ఖమ్మం టు బోనకల్ వెళుతుంది,. ప్రమాదం చేసిన డ్రైవర్ పేరు లోయ గురవయ్య గ్రామం నర్సింహాపురం, చింతకాని మండలం ఖమ్మం జిల్లా పోలీసులు పేర్కొన్నారు.

# హీరో బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. ఇద్దరు మృతి.

**పాల్వంచలో విషాదం.. డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని కుటుంబ సభ్యుల ఫిర్యాదు.**

పాల్వంచ టౌన్,జూలై 16,(ప్రభాత వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని నవభారత్ సెంటర్ సమీపంలో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మైలారం గ్రామానికి చెందిన ఈసం రామాక్ష (49), గ్రామస్థుడు తజావత్ దుడియా కలిసి వ్యవసాయ సామగ్రి కొనుగోలు కోసం హీరో మోటార్‌సైకిల్ (గళీ 28 రీ 7964)పై పాల్వంచకు వచ్చారు.పనులు ముగించుకుని తిరిగి వెళ్తుండగా మధ్యాహ్నం సుమారు 1.15 గంటలకు నవభారత్ సెంటర్ సమీపంలోని భోజన హోటల్ వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు (గిబి 28 ్ర0047) బైక్‌ను బలంగా ఢీకొట్టింది.ప్రమాద తీవ్రతతో బైక్‌ను సుమారు 20 నుంచి 30 మీటర్ల వరకు ఈడ్చుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందగా,మోటార్‌సైకిల్ పూర్తిగా ధ్వంసమైంది.ప్రమాద సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ తాటికొండ లక్ష్మీ ్రకాంత్ బాపూజీ కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా,అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ, బాధ్యుడైన డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని మృతుల కుటుంబ సభ్యులు పాల్వంచ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.











# ప్రభుత్వ భూమిని అక్రమంగా దున్నిన వ్యక్తిపై కేసు నమోదు

**కామేపల్లి ఎస్ఐ పి.శ్రీకాంత్**

కామేపల్లి, జూలై 16 (ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ఊట్కూరు రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా సాగు చేసేందుకై పూనుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.శ్రీకాంత్ గురువారం తెలిపారు.సర్వే నెంబర్ 213 లో ప్రభుత్వ భూమిలో సాగు చేయుటకు అట్టి భూమిని దున్నినందుకు ఊట్కూరు గ్రామానికి చెందిన షేక్ బడే మియా పై స్థానిక జీపీవో కమటం అనిల్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# గంజాయి విక్రయాల నియంత్రణపై సోదాలు

కారేపల్లి,జూలై 16 (ప్రభాతవార్త

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు విద్యార్థులు,యువతను లక్ష్యంగా చేసుకుని వివిధ దుకాణాలలో గంజాయిని చాక్లెట్లు,సిగరెట్, పౌడర్ రూపంలో విక్రయిస్తున్నారని సమాచారం మేరకు గురువారం కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కిరాణా దుకాణాలు,పాన్‌డబ్బాలలో సోదాలు ముమ్మరం చేశారు.గంజాయి హాట్‌స్పాట్‌లపై ప్రత్యేక దృష్టి సారించి,పాన్‌షాపులు,కిరాణా దుకాణాలు ముసుగులో గంజాయి అమ్ముతున్న అక్రమ అమ్మకాలను పోలీసులు పసిగట్టి కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీసులు





సోదాలు జరుపుతున్నారు.అక్రమ గంజాయి రవాణా చేస్తున్నా! వినియోగిస్తున్న పోలీసులకు తెలియపరచాలని అన్నారు.

# ఫ్లెక్సీలు కడుతూ విద్యుదాఘాతానికి గురైన యువకుడు

మణుగూరు, ప్రభాత వార్త, జూలై 16:

మణుగూరు, అశ్వాపురం మండలాల్లో రాష్ట్రమంత్రుల పర్యటన నేపథ్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం... మణుగూరు మండలం శివలింగాపురం గ్రామానికి చెందిన ఎస్ సంతోష్ అనే యువకుడు పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం గ్రామంలో ఫ్లెక్సీ షాప్ నిర్వహిస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున సంతోష్ మణుగూరు మండలంలోని తొగ్గూడెం గ్రామంలోని సమ్మక్కసారలమ్మ ఆలయం సమీపంలో ఫ్లెక్సీలు కడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు.తీవ్రంగా గాయపడిన సంతోష్‌ను మెరుగైన చికిత్స కోసం కొత్తగూడెంలోని ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన వెంటిలేటర్‌పై అత్యవసర చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



# మణుగూరులో అగ్నిప్రమాదం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16:

మండల పరిధిలోని గుట్టమల్లారం ప్రాంతంలో గురువారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక ఒక మెకానిక్ షెడ్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో షెడ్‌లోని విలువైన సామాగ్రితో పాటు అక్కడ రిపేరింగ్‌కు ఉంచిన కార్లు పూర్తిగా కాలి బూడిదగా ప్రమాద తీవ్రతకు భారీగా నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. మంటల ధాటికి మణుగూరు పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి.




# విద్యుత్ భద్రతే తొలి ప్రాధాన్యం: ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి

పుష్కరాలకు సిద్ధం కావాలి..

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోండి

భద్రాచలంలో మొబైల్ ట్రాలీ డీటీఆర్‌ను ప్రారంభించిన సీఎండీ వరుణ్ రెడ్డి

**భద్రాచలం, ప్రభాతవార్త:**



విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఉద్యోగులు పూర్తి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి సూచించారు. గురువారం భద్రాచలం, మణుగూరు ఈఆర్ఓ కార్యాలయాలను సందర్శించిన ఆయన అనంతరం భద్రాచలం డివిజనల్ కార్యాలయంలో విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష    ్యమని పేర్కొన్నారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. భద్రాచలానికి వచ్చే లక్షలాది మంది భక్తులు, గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే విద్యుత్ వ్యవస్థను పటిష్ఠం చేయాలని, దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే స్పందించేలా మొబైల్ ట్రాలీ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్) వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భద్రాచలంలో మొబైల్ ట్రాలీ డీటీఆర్‌ను ప్రారంభించారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, సీనియారిటీ ప్రకారం అర్హులైన ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్పాట్ బిల్లర్లకు పారితోషిక రేట్లు పెంచడమే కాకుండా అవసరమైతే అదనపు సిబ్బందిని కూడా నియమిస్తామని వెల్లడించారు. భద్రాచలం డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు ప్రొజెక్టర్ ద్వారా సీఎండీకి వివరించారు. అనంతరం గాంధీ పార్కులో సిబ్బందితో కలిసి కర్నాటి వరుణ్ రెడ్డి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. మహేందర్, డీఈ జీవన్ కుమార్, ఎమ్మార్టీ డీఈ వెంకటేశ్వరరావు, ఏడీఈలు, ఏఈలు, కార్మిక సంఘాల నాయకులు, భద్రాచలం డివిజన్‌కు చెందిన విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ

ఆలింకో-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో

ట్రైసైకిళ్లు, శ్రవణ పరికరాల అందజేత

**భద్రాచలం క్రైమ్, ప్రభాత వార్త:**



భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఆలింకో-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం మండల విద్యాధికారి తోట మల్ల రమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల నుంచి 49 మంది దివ్యాంగ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు విద్యార్థులకు ట్రైసైకిళ్లు, శ్రవణ పరికరాలు, నడకకు సహాయపడే పరికరాలు తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నానని పేర్కొన్నారు. దివ్యాంగ విద్యార్థులకు సేవ చేయడం భగవంతుడికి సేవ చేసినట్టేనని అన్నారు. అందించిన ఉపకరణాలను సద్వినియోగం చేసుకొని తమ సామర్థ్యాలను పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. కుటుంబ సభ్యులు కూడా వారికి నిరంతరం అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఉపకరణాలు అందించిన ఆలింకో సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపకరణాల వినియోగంపై ఐఈఆర్పీలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల సర్పంచ్ పూనం కృష్ణ, దుమ్ముగూడెం మండల విద్యాధికారి సున్నం సమ్మయ్య, చర్ల మండల విద్యాధికారి రమణ, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సైదులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. జాన్సన్, ఎంపీయూపీఎస్ ప్రధానోపాధ్యాయులు రాజ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, మూడు మండలాల ఐఈఆర్పీలు, సీఆర్పీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా పోరాటం ఆగదు

సీతారామ ప్రాజెక్టుపై ఉప ముఖ్యమంత్రి సహా

ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రాజెక్టు పరిశీలనకు ఉప ముఖ్యమంత్రి సహా ముగ్గురు మంత్రులు జిల్లాకు రానున్న నేపథ్యంలో, రైతుల సమస్యలను ప్రశ్నించేందుకు పార్టీ పిలుపునిచ్చింది. అయితే ముందస్తుగానే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలు మాట్లాడినందుకే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా మా పోరాటం ఆగదు" అని వారు అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసినా సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో జిల్లా రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా రైతులకు నీరిస్తున్నారు సంతోషమే   భద్రాద్రి రైతులను ఎందుకు నిర్లక్ష    ్యం చేస్తున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాలోని చివరి ఎకరం వరకు చేరే వరకు ఉద్యమం ఆగదని, ప్రజల తరఫున ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి ఆయకట్టుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల కోటి పూర్ణ, మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనగంచి శ్రీను, యూత్ ప్రెసిడెంట్ లక్షీ   ్మ చైతన్య రెడ్డి, నాయకులు దారం కృష్ణారెడ్డి, మేడగం శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు ,శ్రీను, లక్ష ్మణ్, సురేష్, ఈశ్వర్, తోకల సతీష్,గుల్ మహ్మద్,శివ,తదితరులు

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు టి ఎస్ యూనియన్ కృషి చేస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కారంపూడి దశంబాబు జిల్లా అధ్యక్షుడు పి నరసయ్య అసోసియేట్ అధ్యక్షుడు భాస్కర్ అన్నారు పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నరసాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష ్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాల లో గురువారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు బి సైదులు దుమ్ముగూడెం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి శ్రీనివాసరావు బి మల్లికా ర్జునరావు బి లక్ష ్మణ్ ఎల్ శివ ఎం సత్యదాస్ విజయ రత్నారావు వంశీ మోహన్ ఆర్ నాగరాజు బి శ్రీనివాసరావు ఆర్ కే జి య మధుసూదన్ రావు ఏ రామారావు జీవీ స్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# టెట్ అర్హత సాధించిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

అప్పీల్స్ గడువు వారం రోజులు పొడిగించాలి: టిపిటిఎఫ్

**భద్రాచలం, ప్రభాతవార్త:**



ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం విడుదల చేసిన పాఠశాల సహాయకుల స్థాయి సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలు (అప్పీలు) స్వీకరించే గడువును ఈ నెల 15తో ముగించకుండా మరో వారం రోజుల పాటు పొడిగించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 13న తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల కావడంతో తాజాగా టెట్ అర్హత సాధించిన పలువురు సీనియర్ పాఠశాల సహాయకులు పదోన్నతుల్లో నష్టపోయే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వారికి సీనియారిటీ జాబితాలో చోటు కల్పించే అవకాశం కల్పించేందుకు అప్పీల్స్ గడువును పొడిగించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ ఉపసంచాలకుల కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమీల భాయ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమీల భాయ్ స్పందిస్తూ, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు డి. ఉమాదేవి, పి. కృష్ణయ్య, ఏ. రామ్‌చంద్, మండలాల బాధ్యులు బి. ప్రకాశ్‌రావు, బి. రవి పాల్గొన్నారు

## ఏజెన్సీలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఏటిఏ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**ఏజెన్సీ లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు అన్నారు గురువారం దుమ్ముగూడెం మండలంలోని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు మరియు జనరల్ ఫండ్ క్యాంపెయినింగ్ లో భాగంగా వివిధ పాఠశాలను ఏటిఏ నాయకులు సందర్శించారు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మారాయిగూడెం  నందు జిల్లా సంయుక్త కార్యదర్శి కొర్స చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏటిఏ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలోని పాఠశాలల బలోపేతానికి రేషనలైజేషన్ ప్రక్రియలో మినహాయింపు ఇవ్వాలని 10 మంది విద్యార్థులకుఒక ఉపాధ్యాయుడు 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు చొప్పున ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంతంలో జీవో ఎంఎస్ నెంబర్ 3 స్థానంలో మరొక జీవోను తీసుకురావాలని రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిలో ఎస్సీ ఎస్టీలకు జరుగుతున్న పదోన్నతుల లో అడక్వసి విధానం ద్వారా జరుగుతున్న అన్యాయాన్ని నిలుపుదల చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలు  మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న తెలుగు హిందీ గ్రేడ్ 2 పండితులు మరియు వ్యాయామ ఉపాధ్యాయుల అప్ గ్రేడేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని ఉపాధ్యాయులకు న్యాయబద్ధంగా రావలసిన పెండింగ్ పిఆర్సి మరియు డీఏలను తక్షణమే విడుదల చేయాలని జిపిఎఫ్ మరియు టి ఎస్ జి ఎల్ ఐ లోన్లను తక్షణమే క్లియర్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర కోశాధికారి సోయం హనుమంతరావు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాసం ఆదినారాయణ పునెం రమేష్ కొర్స వెంకటరమణ పూసం హిందులత సోడి సత్యప్రసాద్ రాంబాబు తుర్రం నరసింహారావు తెల్లం పొద్దయ్య, వర్స వసంతరావు సీతయ్య పూనెం నరేష్ అపక దుర్గారాజు ఇర్ప నరసింహమూర్తి అపక బాలరాజు పాయం శ్రీను గొర్రె రామకృష్ణ పెనుబల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# మాతా శిశు ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం క్షమించరానిది

రేవంత్ రెడ్డి చేతకాని పాలన వల్లే ప్రభుత్వ వైద్యం నిర్వీర్యం
మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ధ్వజం





**కొత్తగూడెం టౌన్, జూలై 16 ప్రభాతవార్త:**
పట్టణంలోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో నిండు గర్భిణీ నిలబడి డెలివరీ అయిన సంఘటన అత్యంత బాధాకరమని, మనసును తీవ్రంగా చలింపజేసిందని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. గురువారం నాడు భారాస ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఆమె ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాధిత గర్భిణీని పరామర్శించి, శిశువు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్మపేట నుండి పేద మహిళలు నమ్ముకుని ఇక్కడికి వస్తే, కనీసం స్పందించే నాథుడే కరువయ్యారు. నొప్పులతో బాధపడుతున్న గర్భిణీకి సరైన ట్రీట్‌మెంట్ ఇవ్వకుండా, ఒక ఇంజెక్షన్ ఇచ్చి 6 గంటల తర్వాత డెలివరీ అవుతుందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. క్షణాల వ్యవధిలో ప్రసవమయ్యే అవకాశం ఉంటుందని తెలిసి కూడా మహిళా రోగుల పట్ల ఇంత అమానుషంగా ప్రవర్తిస్తారా? దేవుడి దయ వల్ల, ఆ తల్లిదండ్రుల పుణ్యం వల్ల పాప ప్రాణాలతో బయటపడింది కానీ, ఏ మాత్రం తేడా జరిగినా ఆ కుటుంబానికి జరిగే నష్టానికి బాధ్యులెవరు?..

గత భారాస ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా, హరీష్ రావు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. నిరంతరం రివ్యూలు చేస్తూ, మందుల కొరత లేకుండా చూశారు. కరోనా వంటి విపత్కర సమయంలోనూ అద్భుత సేవలు అందించారు. కానీ నేడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి చేతకాని పాలన వల్ల ఆసుపత్రుల్లో కనీసం మందులు లేవు, స్కానింగ్ డాక్టర్లు అందుబాటులో లేరు, డయాలసిస్ రోగులు అల్లాడిపోతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అధికారులు నిరంతరం రివ్యూలు నిర్వహించి, పేద ప్రజలకు సక్రమంగా వైద్యం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో భారాస ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## గంజాయి కేసు నిందితుడు అరెస్ట్

జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

**లక్ష్మీమీదేవిపల్లి, జూలై 16 ప్రభాతవార్త:**
2024లో నమోదైన గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడిని లక్ష్మీదేవిపల్లి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం, మేకల శ్రీకాంత్ అనే వ్యక్తి గంజాయి కేసులో నిందితుడిగా ఉండి, కేసు నమోదైనప్పటి నుంచి పోలీసులకు చిక్కకుండా పరారీలో తిరుగుతున్నాడు. నిందితుడి కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన లక్ష్మీదేవిపల్లి పోలీసులు సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారాన్ని వినియోగించి అతని ఆచూకీ గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించి జైలుకు పంపించారు. పరారీలో ఉన్న నిందితులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తున్నామని, నేరాల నియంత్రణలో రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని లక్ష్మీదేవిపల్లి పోలీసులు తెలిపారు.

## నకిలీ విత్తనాలపై కఠిన నిఘా కొనసాగించాలి

పంట సాగులో వర్షపాతం, విత్తనాల లభ్యతపై ప్రత్యేక దృష్టి
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి... రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 16 ప్రభాతవార్త**
:రాష్ట్రంలో వానాకాలం2026 వ్యవసాయ సాగు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు, త్రాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైతులకు పంటల మార్పిడి విధానాలు, ప్రత్యామ్నాయ సాగు పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వానాకాలం సాగుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని, రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా



విత్తనాల నిల్వలు, పంపిణీని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలం2026లో 138.49 లక్షల ఎకరాల్లో పంటల సాగు లక్ష్యంగా నిర్ణయించగా, అవసరమైన 19.68 లక్షల క్వింటాళ్ల విత్తనాలకు గాను 74.44 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, ఇప్పటివరకు 530.43 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుని, సుమారు రూ.3.98 కోట్ల విలువైన విత్తనాలను సీజ్ చేయడంతో పాటు 73 మందిని అరెస్టు చేసి, 39 క్రిమినల్ కేసులు, 2 పీడీ చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు వివరించారు. విత్తన విక్రయ కేంద్రాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రుద్రంపూర్, జూలై 16 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వీకేసీఎం ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ధన్బాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపించి, ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధన్బాద్ గ్రామపంచాయితీ సర్పంచ్ జ్యోతి, సీనియర్ అండర్ మేనేజర్ విజయ గిరి, హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి, ఏఐటియుసి రిప్రెజెంటేటివ్ మేంగన్ రవి, ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ గోపు కుమారస్వామి, ఇతర వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

.వైరా ఎమ్మెల్యే రాందాస్ మాలోత్ ప్రత్యేక పూజలు - దేవాలయ పునర్నిర్మాణానికి రూ.58,116 విరాళం

**.పాల్వంచ టౌన్, జూలై 16 ప్రభాతవార్త**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గురువారం సందర్భంగా అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో సువర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హారతి,మంత్రపుష్పం, నివేదనతో పాటు ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించగా,అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదే రోజు ఉదయం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ మాలోత్ కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి



అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవస్థాన వేదపండితులు,అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి మహాదాశీర్వచనం చేసి శేషవస్త్రాలతో సత్కరించారు. ఇక దేవాలయ పునర్నిర్మాణ పనులకు చుంచుపల్లికి చెందిన భక్తులు పొన్నపు వెంకటసత్యనారాయణరెడ్డి-లక్ష్మీ దంపతులు రూ.58,116 విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ. విజయ్ కుమార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా దాతలను వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ.విజయ్ కుమార్,అర్చకులు,దేవస్థాన సిబ్బంది,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చాతకొండ ఉన్నత పాఠశాలలో సోషల్ ఆడిట్

**లక్ష్మీమీదేవిపల్లి, జూలై 16 ప్రభాతవార్త :**
మండలంలోని చాతకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం నియమించిన సోషల్ ఆడిటర్ బృందం గురువారం సందర్శించింది పాఠశాలలో అందుతున్న విద్యా ప్రమాణాలు, సౌకర్యాలను పరిశీలించే నిమిత్తం ఈ తనిఖీలు జరిగాయి పాఠశాలలోని అన్ని విభాగాలను క్షుణంగా పరిశీలించి హెచ్ఎం టీచర్ల బోధనా తీరు విద్యార్థుల ప్రగతి పాఠశాలలోని భౌతిక వనరులు మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించి తనిఖీ చేశారు. ఇతని కిలో అధికారి హరీష్ పంచాయతీ సర్పంచ్ ఈశ్వరమ్మ, వివో ప్రసన్నకుమారి ఉపాధ్యాయులు ఉన్నారు.



# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**మున్నేరు వాగులో ప్రత్యేక దాడులు..**

**13 ట్రాక్టర్లు స్వాధీనం**

**- కేసులు నమోదు**

**ముదిగొండ ప్రభాతవార్త, జూలై 16 :**



ముదిగొండ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. ముదిగొండ సీఐ ఓ. మురళీ ఆదేశాల మేరకు ఎస్సై టి. అశోక్ ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామున ప్రత్యేక దాడులు నిర్వహించి, అక్రమంగా ఇసుక తరలిస్తున్న 13 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. పెద్దమండవ, గందసిరి మున్నేరు వాగుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు కమలాపురం, చిరుమర్రి, న్యూ లక్ష్మీపురం గ్రామాల పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 13 ట్రాక్టర్లను పట్టుకుని ముదిగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ ఓ. మురళీ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణా, సహజ వనరుల దోపిడీని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన సమాచారం ప్రజలు పోలీసులకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ అబ్దుల్ ఖలిక్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, కృష్ణతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర




## ముదిగొండ విశాల సహకార సంఘాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ తారస్ కుమార్

**ముదిగొండ ప్రభాత వార్త, జూలై 16 :**



ముదిగొండ మండలంలోని విశాల సహకార సంఘాన్ని ట్రైనీ కలెక్టర్ తారస్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ తుపాకుల యలగొండ స్వామిని కలిసి సంఘం ద్వారా రైతులు, ప్రజలకు అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు అందిస్తున్న పంట రుణాలు, ఎరువులు, విత్తనాల సరఫరా, ఇతర సంక్షేమ కార్యక్రమాల గురించి చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి ట్రైనీ కలెక్టర్‌కు వివరించారు. సహకార సంఘం పనితీరు, రైతులకు అందుతున్న సేవలపై ట్రైనీ కలెక్టర్ ఆసక్తిగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ తారస్ కుమార్ మాట్లాడుతూ, విశాల సహకార సంఘం ద్వారా రైతులకు, ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. చైర్మన్ స్వయంగా కార్యాలయంలో అందుబాటులో ఉండి రైతుల సమస్యలను తెలుసుకుంటూ సేవలు అందించడం సంతోషకరమైన విషయమని ప్రశంసించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ఇదే విధంగా కృషి కొనసాగించాలని సూచించారు. అనంతరం కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్, సిబ్బందితో మాట్లాడి నిర్వహణ విధానంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ రీసర్వేలో క్షేత్రస్థాయిలో సంపూర్ణ పారదర్శకత పాటించాలి...

**కలెక్టర్ సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో భూ రీసర్వే పై సర్వేయర్లు, రెవెన్యూ అధికారులకు అవగాహన సమావేశం లో కలెక్టర్ దివాకర్ టిఎస్...**

**. సత్తుపల్లిజూలై16 ప్రభాతవా ర్త**



భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీసర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం సత్తుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మండల సర్వేయర్లు, గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందికి భూ రీసర్వేపై అవగాహన సమావేశం నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భూ రీసర్వే ఉద్దేశం భూమిని విభజించడం కాదని, ఆ భూమిపై ప్రస్తుతం ఎవరు సాగు చేస్తున్నారు, వారి పేరుపై ఎంత భూమి నమోదై ఉంది, వారికి పట్టాదారు పాస్‌బుక్ ఉందా లేదా అనే అంశాలను మాత్రమే నిర్ధారించడమే రీసర్వే ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణం సరిపోతున్నాయా లేదా అన్న విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, అసాధారణంగా ఎక్కువ లేదా తక్కువ విస్తీర్ణం నమోదైతే, దాని కారణాలను పూర్తిగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు. ప్రతి భూ రీసర్వే సమయంలో సంబంధిత రైతు వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలు వంటి అన్ని పత్రాలను తప్పనిసరిగా సేకరించాలని అన్నారు. సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా తయారు చేయడం, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ నమోదు చేయడం వంటి ప్రక్రియలను తప్పనిసరిగా పూర్తి చేయాలనిఅన్నారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ఇప్పటికే భూ రీసర్వే విజయవంతంగా నిర్వహించామని, ఆధునిక సర్వే పరికరాలతో గ్రామాల మధ్యసరిహద్దుసమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. అక్కడ ప్రజలు రీ సర్వేపై సంతృప్తి వ్యక్తం చేశారని, కుటుంబ వివాదాలు మినహా పెద్దగా అభ్యంతరాలు రాలేదని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎడీ సర్వేయర్ రాజేందర్, సత్తుపల్లి మండల తహసీల్దార్ పున్నం సత్యనారాయణ, సర్వేయర్లు, గ్రామ పాలనాధికారులు, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న మహిళ మెడ నుంచి బంగారు గొలుసు చోరీ

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం ముత్తాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామంలో బానోతు భద్రు తన ఇంటి ఆవరణలో ఉన్న రేకుల షెడ్డు కింద తన భార్యతో కలిసి నిద్రిస్తుండగా గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి బానోతు భద్రు భార్య మెడలో ఉన్నటువంటి మూడున్నర తులాల బంగారాన్ని పుస్తెలతాడు తో సహా లాక్కొని బైకుపై పారిపోయారని బానోతు భద్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు

## పాత బస్సు సర్వీసులు పునరుద్ధరించండి

**ఐదు గ్రామాలను బస్సు సర్వీసులు లెక జనాలు ఇక్కట్లు**

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లోని ప్రధమంగా ఐదు గ్రామం గ్రామాలు కారుకొండ ఎక్స్ రోడ్ బిల్లుడు తండా మద్రాస్ తండా కోయగూడెం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ ఐదు గ్రామాల పరిసర ప్రాంత ప్రజలము మా ప్రాంతము మీదుగా వెళ్లేందుకు నేరుగా వెళ్లి టి జి ఎస్ ఆర్ టి సి బస్సు సర్వీసులు లేకపోవడంతో విద్యార్థులు ఉద్యోగులు కార్మికులు రైతులు మహిళలు ఉద్యోగులు రోగులు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పాత సర్వీస్ లను పునరుద్ధరించి ఐదు గ్రామాలు ఎక్స్ రోడ్ బిల్లుడు తండా మద్రాస్ తండా కోయగూడెం ముత్యాలపాడు ఎక్స్ రోడ్ ఎల్లెందు మార్గంలో ప్రతిరోజు కనీసం ఐదు సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ప్రజల అవసరాల దృశ ఈ యొక్క మాభ్యర్థనను సానుకూలంగా స్పందించి పాత సర్వీసును పునరుద్ధరించి ప్రజల డిమాండ్ నెరవేర్చాలని పలువురు వాపోతున్నారు

# పాత్రికేయుడు శాంసన్ రాజుకు పితృవియోగం..

**. మృత దేహానికి నివాళులర్పించిన టియుడబ్ల్యూజే ఐజేయు నేతలు...**

**కొత్తగూడెం, జూలై 16 ప్రభాతవార్త:**



పాత్రికేయుడు శాంసన్ రాజు తండ్రి నక్క ఆనంద రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే టియుడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు జే వెంకట రత్నం, జిల్లా కార్యదర్శి జునుమాల రమేష్ లు అక్కడికి చేరుకొని ఆనందరావు మృత దేహానికి నివాళులర్పించి, రిపోర్టర్ శాంసన్ రాజుకు, వారి కుటుంబ సభ్యులను పరమర్శించి, వారికి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వెంకట రత్నం మాట్లాడుతూ... శాంసన్ కుటుంబానికి యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. తక్షణ సహాయంగా 10వేలు అందించారు. యూనియన్ సభ్యులందరు శాంసన్ కు ఆండగ ఉంటారని హామీ ఇచ్చారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, నాయకులు రాజేష్, ప్రతాప్, జాన్సన్ డేవిడ్ (బాబు)సురేష్, హరి, మురళి, క్రాంతి, రాము, కుమార్, భాష్యం నాని, సూరి పలువురు జర్నలిస్టులు, ఐజేయు నాయకులు పాల్గొని ఆనందరావు పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**నల్లబెల్లి, జులై 15, ప్రభాతవార్త**

పంట పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలి అని మనస్థాపం చెంది ఓ రైతు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లబెల్లి మండలం శనిగరం గ్రామ సమీపంలోని జాతీయ రహదారి పక్కన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం అయోధ్య నగర్ గ్రామానికి చెందిన పుప్పాల దేవేందర్ (35) అనే రైతుకు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది దీంతో పాటు ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు ఈ నేపథ్యంలో పంట సాగు కోసం చేసిన అప్పులు తీసుకొని పెట్టుబడిగా ఉపయోగించాడు. ఈ సంవత్సరం పంట సాగు కోసం వరి నారు ఏర్పాటు చేసుకున్నాడుఈ ఏడు వర్షాలు సరిగా కురువకపోవడంతో పెట్టిన వరినారు మడి అంతా ఎండిపోవడాన్ని గమనించిన బాధిత రైతు ఓపక్క వర్షాలు లేక పంటలు ఎలా పండుతాయి మరోపక్క పంట సాగు కోసం తెచ్చిన అప్పులు ఏ విధంగా తీర్చాలి అని మనస్థాపం చెంది నల్లబెల్లి మండలం శనిగరం శివారులోని జాతీయ రహదారి పక్కనే ఉన్న చెట్టుకు గురువారం ఉరివేసుకొని మృతి చెందాడు.

## సర్పంచ్‌లకు పెండింగ్ బకాయిలను చెల్లించాలి

దుగ్గొండి, జులై 15, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు గత సర్పంచులకు బకాయి బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తుంటే, మరోవైపు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రాంట్స్ నుంచి పాత విద్యుత్ బిల్లులు చెల్లించాలని వేధిస్తోందని నాచినపల్లి సర్పంచ్ పెండ్యాల రాజు ఆరోపించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గత మూడు సంవత్సరాలుగా పెం డింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను ఉన్నప్ప ట్లుగా చెల్లించాలని డీపీఓ, ఎంపీఓలు వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మాజీ సర్పం చుల కు బిల్లులు చెల్లించేందుకు చేతులు రాని ప్రభుత్వం, గత ప్రత్యేక పరిపాలన అధికారుల కాలంలో పడ్డ బకాయి బిల్లులు చెల్లించాలని డి మాం డ్ చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నిం చారు. నాచినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గత మూడు సంవత్సరాలుగా 12 లక్షల రూపాయల విద్యుత్ బిల్లు వచ్చిందని, ప్రత్యేక పాలనాధి కారుల నిర్లక్ష్యం వల్ల బిల్లుల చెల్లింపులు ఆలస్యం కావడం కారణంగానే తాము ప్రస్తుతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. గతంలో నాచినపల్లిలో ప్రత్యేక పాలన అధికారిగా ఎంపీఓ విధులు నిర్వహించిన వ్యక్తి బిల్లుల చెల్లింపుల్లో నిర్లక్ష్యంగా వహించగా, కొత్తగా వచ్చిన ఎంపీఓ బకాయిల కోసం వేధిస్తున్నారని ఆరోపించారు.

# రైతులు ఆరుతడి పంటలే పండించాలి

**ఆళ్లపల్లి జులై 16 ప్రభాతవార్త:**

రైతులు ఈ వర్షాకాలం సీజన్లో తప్పనిసరిగా వర్షపాతం ఉన్నటువంటి పంటలను పండించకుండా వర్షం తక్కువగా ఉండే పంటల పై మొగ్గు చూపాలని వ్యవసాయ శాఖ అధికారి కుమార్ రాజా అన్నారు. మండల పరిధిలో పాతూరు జిన్నెలగూడెం మర్కోడు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పిస్తూ ఈ వర్షాకాలంలో ఎల్ నిను ప్రభావంతో వాతావరణం లో మార్పులు రావడం వలన వర్షాలు తక్కువగా ఉంటాయని అసలు ఎల్ నిను అంటే సముద్ర వాతావరణంలో వచ్చే ఒక సహజ మార్పు అన్నమాట సముద్రపు నీళ్లు సాధారణ కన్నా ఎక్కువ వేడెక్కడంతో ఎల్ నిను అంటారని దాని ప్రభావంతో వాతావరణంలో గాలులు మారిపోతాయని ఖరీఫ్ పంటలకు నష్టం కలుగుతుందని అన్నారు. ఎక్కువ ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంటుందని లా నినా వస్తే సముద్రం చల్లబడుతుందని అప్పుడే అధిక వర్షాలు కురుస్తాయని అంతవరకు వర్షాలు వచ్చే అవకాశాలు ఉండవని



అందుకే రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ ఖరీఫ్ సాగులో తేలిక పంటలు తక్కువ వర్షపాతంతో పండించే పంటలు సాగు పై ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. వరి పంటకు బదులు పెసర మినిము బొబ్బరి వంటి పంటలను సాగు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్కోడు సర్పంచ్ రమాదేవి ఏఈఓ అరుణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

**ములకలపల్లి, జూలై 16 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో గురువారం కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రెండో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ, కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజంలోని బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. గిరిజనుల పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ వారిని ఏకం చేసి భూ పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన నిరంతరం డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు చేపట్టిన ఉద్యమంలో కూడా



పాల్గొని రైతాంగానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ రైతాంగం, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను కొనసాగిస్తామని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరి పద్మ, ఈసం అశోక్, ఈసం శివ, ఈసం వీరభద్రమ్మ, ఈసం శ్రీలత, మడకం గోవిందు, ప్రమీల, సుజాత, ఈసం వెంకటమ్మ, మడకం వెంకటమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలంతా భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, జూలై 16 ప్రభాతవార్త:**



రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం చుంచుపల్లి మండలం విద్యానగర్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే స్వయంగా ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రజలు ఎన్నికల



అధికారులు, బీఎల్ఏలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని, రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జనార్దన్, ఆర్ఐ జి. నరసింహారావు, వీఆర్వోలు బాలాజీ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు

## సర్ ఇంటింటి కార్యక్రమాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ బృందం

**ఆళ్లపల్లి జూలై 16 ప్రభాతవార్త:**

సర్ ఇంటింటి కార్యక్రమాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ పినపాక నియోజకవర్గ ఇన్చార్జి (తెలంగాణ ఉద్యమకారులు) మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల్ రాజేందర్ మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి బిఆర్ఎస్ అధ్యక్షులు పాయం నరసింహారావు సర్ కార్యక్రమంలో మండల కేంద్రంలో రాయిపాడు ముత్తాపురం అనంతోగు ఆళ్లపల్లి గ్రామాలలో బిఎల్ ఓ లతో కలిసి సర్ ఇంటింటి కార్యక్రమం అమలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఎల్ ఓలు ప్రతి ఓటరకి సర్ పారాలను తప్పనిసరిగా అందించాలని పారాలు నింపడంలో ఓటర్లకు అవగాహన ఉండదని బిఎల్ ఓలు పారాల్లో నింపేటప్పుడు దగ్గరుండి వారికి సాయం చేయాలని ప్రతి ఓటరు సర్ నింపిన పారాన్ని పరిశీలించి తీసుకోవాలని ఏ ఒక్కరు ఓటరు దగ్గర పారాలు మర్చిపోయిన వా పారాలు పూర్తి చేసి తీసుకోకపోయినా ఓటరు ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఉంటుందని బిఎల్ఓలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యదర్శి బాబా, కొమరం వెంకటేశ్వర్లు కిషోర్ బాబు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అంగన్వాడీ టీచర్ నియామకాలలో పారదర్శకత పాటించాలి

బీజేపీ నేత పొనిశెట్టి వెంకటేశ్వర్లు

**పాల్వంచ, జూలై 16 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం, మండలంలో ఇటీవల ప్రకటించిన 29 అంగన్వాడీ టీచర్ పోస్టుల నియామకాలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని బీజేపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డీఆర్ఓ పద్మావతి కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో, అంగన్వాడీ టీచర్ పోస్టులు ఇప్పిస్తామని కొందరు అధికార పార్టీకి చెందిన వ్యక్తులు మంత్రి పేరు చెప్పి అభ్యర్థుల నుంచి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, నియామక ప్రక్రియను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని కోరారు. ఈ నెల 18వ తేదీ తరువాత నిర్వహించనున్న అంగన్వాడీ టీచర్ పోస్టుల ఇంటర్వ్యూలను అర్హత, మెరిట్ మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే నిర్వహించి, రాజకీయ లేదా ఇతర అనుచిత జోక్యాలకు అవకాశం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అవినీతి లేదా అక్రమాలకు ఎలాంటి తావులేకుండా పూర్తి పారదర్శకతతో నియామక ప్రక్రియను నిర్వహించి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూక్యా మోహన్,మాదారపు లక్ష్మణ్, నాగేంద్ర బాబు, భట్టు అశోక్ లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన వారాహి సురేష్

**కొత్తగూడెం టౌన్, జూలై 16 ప్రభాతవార్త**



:ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపక అధ్యక్షుడు, గ్రీన్ మోటర్ వెహికల్ వ్యవస్థాపకులు, మన్ కీ బాత్ కార్యక్రమం లో మోడీ చే ప్రశంశలు పొందిన నర్వి రాజశేఖర్ (మొక్కల రాజశేఖర్) పిలుపు మేరకు జిల్లా కేంద్ర గ్రంథాలయం లో సురేష్ (శ్రీ వారాహి) వేప మొక్కను నాటడం జరిగింది. అనంతరం సురేష్ మాట్లాడుతూ భూభాగం లో 33 శాతం పచ్చదనం ఉండాలని దాని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నప్పటికీ రాజశేఖర్ ప్రకృతి తో మమేకం అయ్యి ప్రతి రోజు మొక్కలు నాటడం జీవితంలో భాగం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు అని అన్నారు.

# జెన్ జెడ్ ఉద్యమం, రాయల చంద్రశేఖర్ పోరాట స్ఫూర్తితో ప్రజలు పోరాడాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు**

**కేజీ రామచంద్ర పిలుపు**

ఖమ్మం అర్బన్, జూలై 16(ప్రభాత వార్త )



దేశంలో పెరిగిపోతున్న దోపిడీ, అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, బాధ్యులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని నరేంద్ర మోడీ హోంశాఖ మంత్రి అమిత్ షా లు రాజీనామా చేయాలని అసమానతలు, డ్రగ్స్ కుంభకోణాలు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జన్ జడ్ ఉద్యమం ద్వారా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో యువతరం నిర్వహిస్తున్న పోరాటాలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తూ, యువతరం సోనం వాంగ్ చుక్, అభిజిత్ దీప్కే..తదితరులు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష పోరాటాలు విజయవంతం కావాలని వారికి విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ నాయకులు కేజీ రామచందర్ పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలో రామదల సేయ విజ్ఞాన కేంద్రంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగయ్య అధ్యక్షతన పార్టీ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ కేంద్ర కన్వీనర్ రాయల చంద్రశేఖర్ రెండవ వర్ధంతి జరిగింది. సభలో రాయల చంద్రశేఖరకు హాజరైన సభకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చిత్రపటానికి పుష్ప గుచ్ఛాలుంచి ఘనంగా నివాళులర్పించారు. కేజీ రామచంద్ర హాజరై మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రజలను ప్రపంచ కుబేరులైన అదాని అంబానీ లను ప్రోత్సహించి అన్ని వనరులనుదోపిడి చేస్తున్నారని ప్రజలు చైతన్యవంతమై దేశాన్ని కాపాడుకోవడం కోసం ప్రజా ఉద్యమాలలోకి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పుష్కరకాలం గడిచినప్పటికీ దేశంలో ప్రజలు అధోగతిపాలై అన్ని రంగాలు పెట్టుబడి దారీ వర్గాలు చేజిక్కించుకొని దేశాన్ని నిలువుదో పిడి చేస్తున్న ప్రధాని మోడీ మోనవహిస్తున్నారని ఆయన విమర్శించారు. పార్టీ రాష్ట్ర నాయకులు,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, ఎమర్జెన్సీ అనంతరం లీగల్ బహిరంగ అవకాశాలు రావడంతో రాయల చంద్రశేఖర్ను లీగల్ గా పని చేయించాలని పార్టీ నిర్ణయించిందని ఈ నిర్ణయం లో భాగంగా రాయల చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగాను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగాను పనిచేశాడని ఆ తర్వాత అఖిలభారత యునైటెడ్ కిసాన్ సభ జాతీయ కన్వీనర్ గా ఎన్నికైనడని పార్టీ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్గా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా కూడా పనిచేశాడని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే రమ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ రెడ్డి ఆచరణ వాది కాదని పార్టీ చేస్తున్న విప్లవ కార్యాచరణ సరైన ఫలితాలను ఇస్తుందా లేదా అని నిరంతరం సృజన శీలంగా ఆలోచించేవాడని పార్టీ ఆచరిస్తున్న ప్రతిఘటన పోరాట పందా ముందుకు పోతున్నదా లేదా అని గతి తారీకు భౌతిక దృష్టితో ఆలోచించేవాడని దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ప్రతిఘటన పోరాట పంథా కార్యకర్తల చేతనే దళాలు ఏర్పాటు చేసుకునే స్థితిలోనే ఎందుకు కొనసాగుతున్నదని ప్రశ్నించాడని అన్నారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు చంద్ర అరుణ మరో కార్యదర్శి వర్గ సభ్యులు, సీనియర్ నాయకులు పాయం చిన్న చంద్రన్ తదితరులు మాట్లాడుతూ... దేశ తీవ్రమైన ఆర్థిక రాజకీయ సామాజిక సంక్షోభంలో కూరుకుపోయిందని దీనికి బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా నే బాధ్యులని వారు విమర్శించారు. ఈ సభలో రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం, నాయని రాజు, కొత్తపల్లి రవి, ఆవుల వెంకటేశ్వర్లు, గుర్రం అచ్చయ్య,జి రామయ్య, ఆవుల అశోక్, జిల్లా నాయకులు బందెల వెంకయ్య, రేపాకుల శివలింగం,టీ ఝాన్సీ, అమర్లపూడి రాము, గంటా శ్రీనివాసరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, బీరెల్లి లాజర్, సిహెచ్ శిరోమణి, జి లలిత,కే శ్రీనివాస్, పి శోభ, మలీదు నాగేశ్వరావు, తిమ్మిడి హనుమంతరావు, జాటోతు కృష్ణ,కల్లూరి కిషోర్ ఎస్ కే లాల్మియా, జి ధర్మ, వై గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ వర్ధంతి సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు గడ్డం లక్ష్మణ్,యోగానందం, కంకణాల శ్రీనివాస్ , ప్రభు, పేరాల శ్రీకాంత్ బృందం రాయల చంద్రశేఖర్ మీద, అమరవీరుల మీద విప్లవ గేయాలను ఆలపించినారు.




## అనాధ మృత దేహానికి
# అన్నం అంత్యక్రియలు

ఖమ్మం అర్బన్,జులై16(ప్రభాతవార్త)




ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన పోరళ్ల నాగేశ్వరరావు వయసు 50 సంవత్సరాలు గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతూ ఈనెల 13వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు మృతునికి భార్య పిల్లలు లేనందున అతని బంధువులు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడానికి ఆర్థిక స్థోమత లేక ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్ ని సంప్రదించగా స్పందించిన అన్నం శ్రీనివాసరావు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న మృతదేహాన్ని తీసుకువచ్చి గురువారం హిందూ సాంప్రదాయ ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో మృతుని బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి..
# వేతనాలు చెల్లించాలి

**రాష్ట్ర ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ సంఘం డిమాండ్**

ఖమ్మం వైద్య విభాగం, జూలై 16(ప్రభాత వార్త)



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే ఐఎఫ్ఎస్సి ద్వారా వేతనాలు చెల్లించాలని రాష్ట్ర సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారంతెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని నేడు తెలంగాణ ఆరోగ్యశ్రీ ప్రభుత్వ ఆసుపత్రుల డేటా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వినతిపత్రం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, తాము గత 18 సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ఇప్పటికీ ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు. తమను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐ ఫ్ ఎం స్ ద్వారా వేతనాలు చెల్లించాలని, అలాగే పీఫ్ , ఈ స్ ఐ వంటి సంక్షేమ సౌకర్యాలు అమలు చేయాలని మంత్రిని కోరారు. అదేవిధంగా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు గత 10-12 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేసి, ఇకపై ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి వారి సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆరోగ్యశ్రీ ప్రభుత్వ ఆసుపత్రుల డేటా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్, నిఖిలేష్, రఘురామ్ (హైదరాబాద్), నిరంజన్, నాగేష్, బాలు (మిర్యాలగూడ ), కృష్ణ (నల్గొండ జిల్లా), సమత, భాస్కర్ (వరంగల్ జిల్లా) తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ప్రారంభమైన హ్యాకథాన్

ఖమ్మం విద్యా విభాగం జూలై 16, ప్రభాత వార్త:

విద్యార్థులలోని ఆలోచనలను పదును పెట్టే ఉద్దేశ్యంతో "హ్యాకథాన్ 2026" పేరుతో యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో నిర్వహించే రెండు రోజుల హ్యాకథాన్ గురువారం ప్రారంభమైందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కొత్త విషయాలను ఆలోచించడం సృజనాత్మకత అవుతుందని, కొత్త విషయాలకు రూపాన్ని ఇవ్వడం ఆవిష్కరణ అవుతుందని అభిప్రాయపడ్డారు. ఆధునిక సమాజంలో విద్యార్థులకు సృజనాత్మకత లేనిదే మనుగడ కష్టమని తెలియజేసారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హ్యాకథాన్‌లో భాగంగా 250 మంది విద్యార్థులు పాల్గొని కోడ్‌స్యాండ్ బాక్స్, ఏ.ఐ. సోర్‌క్యాటిక్ ట్యూటర్, ఐ.పి.యల్ టికెటింగ్ వంటి థీమ్స్ పై విద్యార్థులకు 48 గంటల పరిశోధనాత్మక, కోడింగ్ వివరణతో అందించేలా సూచించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. రెండు రోజుల అనంతరం విజేతలను ఎంపిక చేయనున్నట్లు, గెలుపొందిన విద్యార్థులను ప్రశంసా పత్రాలను అందించనునట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. నూతన ఆవిష్కరణలకు సృజనాత్మకత మూలం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. థీమ్స్‌కు



అనుగుణంగా ఏ.ఐ.ను ఉపయోగిస్తూ ట్యూటర్ విధులను నిర్వర్తించే అప్లికేషన్ తయారీ, ఏ కంప్యూటర్ భాషనైనా ఎక్కడినుండైన అమలు పరిచే అప్లికేషన్ తయారీ, ఐ.పి.ఎల్., క్రీడకు అనుగుణంగా పూర్తి అప్లికేషన్‌ను ఫుల్‌స్టాక్ లో నిర్వహించటం వంటి సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనడం ముఖ్య ఉద్దేశాలుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లారిటిఎడ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సి.ఈ.ఓ. తాళ్ళూరి రాజీవ్ చంద్ర తో పాటు కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇన్‌క్యుబేషన్ సెల్ ఇనఛార్జ్ మురళీ మోహన్, పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు,ఎ.వి.వి. శివ ప్రసాద్, విభాగాధిపతులు సుప్రియ, స్ఫూర్తి, పద్మావతి, జి. ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాల కట్టడికి విస్తృత తనిఖీలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని వివిధ దుకాణాలలో గంజాయిని చాక్లెట్లు, సిగరెట్, పౌడర్ రూపంలో విక్రయిస్తున్నారని సమాచారం మేరకు



గురువారం కారేపల్లి, ఖమ్మం టౌన్, కూసుమంచి పోలీస్ స్టేషన్ల పరిధిలో కిరాణా దుకాణాలు, పాన్‌డబ్బాలలో తనిఖీలు ముమ్మరం చేశారు. గంజాయి హాట్‌స్పాట్‌లపై ప్రత్యేక దృష్టి సారించి, పాన్‌షాపులు, కిరాణా దుకాణాలు ముసుగులో జరుగుతున్న అక్రమ అమ్మకాలను పోలీసులు పసిగట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

# ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు

**ఇన్స్పెక్టర్ మోహన్ బాబు**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని వివిధ దుకాణాలలో గంజాయిని చాక్లెట్లు, సిగరెట్, పౌడర్ రూపంలో విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ మోహన్ బాబు ఆధ్వర్యంలో ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాడుబడ్డ బంగ్లాలు, నిర్మానుష ప్రాంతాలు, పార్కులు, కిరాణా దుకాణాలు, పాన్‌డబ్బాలలో తనిఖీలు ముమ్మరం చేశారు. గంజాయి హాట్‌స్పాట్‌లపై ప్రత్యేక దృష్టి సారించి, పాన్‌షాపులు, కిరాణా దుకాణాలు ముసుగులో జరుగుతున్న అక్రమ అమ్మకాలను పోలీసులు పసిగట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.



# వికలాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ



**ఇల్లందు, జూలై 16, ప్రభాతవార్త:**

ఇల్లందు మండల ఎంపీడీఓ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ అలిమ్కో (ఏ ఎల్ ఎం సి ఐ ఓ) సహకారంతో ఇల్లందు, టేకులపల్లి మండలాలకు చెందిన వికలాంగ విద్యార్థులకు వారి అవసరాలకు అనుగుణంగా పలు సహాయక ఉపకరణాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వికలాంగత విద్యార్థుల భవిష్యత్‌కు అడ్డంకిగా మారకూడదన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకునేలా అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పురపాలక చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ళ సూర్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంమహేష్, దిశ కమిటీ సభ్యురాలు బానోత్ శారద, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి, సర్పంచులు వల్లాల మంగమ్మ, ధనసరి స్రవంతి, కౌన్సిలర్లు ఎండీ జాఫర్, అజ్మీర్ వంశీ, చిల్లా విజయభారతి, నీలపు రమేష్, కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, షేక్ హసీనా, ఈశ్వర్, ఉల్లింగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సులభ్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**ఇల్లందు అర్బన్, జూలై 16, ప్రభాతవార్త:**

సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న కర్మచారి కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించడంతో పాటు చట్టబద్ధమైన కార్మిక హక్కులు, సంక్షేమ సౌకర్యాలను అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో ఇల్లందు ఎస్‌వోటూ జీఎం ఎస్.ఆర్.వి. ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. రాసుద్దీన్, రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి పరిధిలోని 200కు పైగా మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యతను సుమారు 30 ఏళ్ల క్రితం సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్‌కు అప్పగించినప్పటికీ, అక్కడ పనిచేస్తున్న కర్మచారి కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని ఆరోపించారు. వేతనాలు అందక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబాలను పోషించుకోవడం కూడా కష్టంగా మారిందని తెలిపారు. పలుమార్లు సింగరేణి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అదేవిధంగా కార్మికులకు చట్టప్రకారం అమలు చేయాల్సిన ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ వంటి సౌకర్యాలను కల్పించడం లేదని, 32 నెలలుగా పెండింగ్‌లో ఉన్న డీఏను కూడా విడుదల చేయడం లేదని ఆరోపించారు. హైకోర్టులో కేసు ఉందనే కారణంతో డీఏ నిలిపివేయడం సమంజసం కాదని, కార్మికుల హక్కులకు న్యాయ వివాదాలకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే చెల్లించడంతో పాటు, 32 నెలల డీఏ బకాయిలు విడుదల చేసి, ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ తదితర చట్టబద్ధ హక్కులను తక్షణమే అమలు చేయాలని ఐఎఫ్టీయూ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా నాయకుడు డి. మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త వేసిన వారిపై చర్యలేవి..? పుర అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు







**ఇల్లందు, జూలై 16, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ 16వ వార్డులోని రైస్ మిల్ పక్కన ఉన్న గల్లీలో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారం కారణంగా పాములు సంచరిస్తుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యను స్థానిక కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సమస్యపై మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ స్పందించి, మట్టి తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.అయితే, అక్రమంగా మట్టి, చెత్త వేసిన వారిపై కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో సమస్య కొనసాగిందని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ స్వంత ఖర్చుతో జేసీబీ ఏర్పాటు చేసి గల్లీలో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి ప్రజలకు ఉపశమనం కల్పించారు.16వ వార్డులో ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై విచారణ చేపట్టి, అక్రమంగా చెత్త, మట్టి వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎం జె పి గురుకులలో సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మహాత్మా జ్యోతిభా ఫూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, సిఇసి మొదటి సంవత్సరం మిగిలిపోయిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు టేకులపల్లి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి ఆదేశాల మేరకు 202627 విద్యా సంవత్సరానికి గాను ఈ ప్రవేశాలు కల్పిస్తున్నారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం క్యాంపస్‌లోనే మహాత్మా జ్యోతిబాపూలే కొత్తగూడెం టేకులపల్లి జూనియర్ కళాశాలలు రెండూ విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ రెండు కళాశాలల్లోని ఖాళీ సీట్ల భర్తీ కోసమే ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నారు. ఈ స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల ..20072026 (సోమవారం) ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు.. రామవరంలోని ఎం జె పి టీబీసీడబ్ల్యూఆర్ పాఠశాల ఆవరణలో జరగనుంది. అర్హులైన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలను ( టి సి, ఎస్ఎస్సి మార్కుల మెమో, స్టడీ సర్టిఫికేట్, ఆదాయ, కుల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు) తీసుకొని హాజరుకావాల్సి ఉంటుంది. ఏదైనా ధ్రువపత్రం తక్షణమే అందుబాటులో లేకపోతే సమర్పించడానికి వారం రోజుల గడువు ఇస్తామని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేరిన విద్యార్థులకు లభించే ఉచిత కార్పొరేట్ స్థాయి వసతులను ఆయన వివరించారు. ఉచిత రెసిడెన్షియల్ విద్యతో పాటు పౌష్టికాహారంలో భాగంగా రోజుకో గుడ్డు, నెలకు 4 సార్లు చికెన్, 2 సార్లు మటన్ అందిస్తారు. అలాగే ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, బెడ్ మెటీరియల్, ట్రంక్ బాక్స్, షూస్ సరఫరా చేస్తారు. చదువుతో పాటు నీట్ (వినినిగి), ఈఏపీసెట్ (నితిశిదినిగి) వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణ ఉంటుంది. ఆధునిక సైన్స్ ల్యాబ్, లైబ్రరీ వసతులతో పాటు శిబిసీ, సీఎం కప్ వంటి క్రీడా పోటీలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, బీసీ మరియు ఇతర అర్హత గల విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9182833213, 9703431825, 7569895883 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు.




## ఈశ్వరమ్మ యాదవ్‌పై వ్యాఖ్యలు ఖండనీయం



**ఇల్లందు అర్బన్, జూలై 16, ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణంలోని ద్వారకా నగర్‌లో యాదవ సంఘం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యాదాద్రి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులైన పోతాబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌పై ఇటీవల జక్కడి శివ చరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను యాదవ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈశ్వరమ్మ యాదవ్‌పై చేసిన వ్యాఖ్యలు యాదవ సామాజిక వర్గాన్ని అవమానించేలా ఉన్నాయని ఆరోపించారు. శివ చరణ్ రెడ్డి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా యాదవులు ఏకమై రాజకీయంగా తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్, భయ్యా వరప్రసాద్ యాదవ్, కళాశాల శ్రీనివాస్ యాదవ్, పెరుగు కోటేశ్వరరావు యాదవ్, మద్ది మల్లేష్ యాదవ్, పెరుమల్ల శీను యాదవ్, రాజలింగం యాదవ్, కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, ట్రాఫిక్ నియమాలు, పోక్సో చట్టంపై అవగాహన

**ఇల్లందు అర్బన్, జూలై 16, ప్రభాతవార్త:**



డ్రగ్స్ నిషేధం, ట్రాఫిక్ నియమాలు, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎస్సై కొత్తపల్లి ఉమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం వల్ల యువత జీవితాలు నాశనమవుతున్నాయని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అలాగే, మైనర్లపై లైంగిక నేరాల నిరోధానికి అమలులో ఉన్న పోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు విద్యాసాగర్, హనీఫ్, వాలు, ప్రధానోపాధ్యాయుడు డి. ఫూల్ సింగ్, రవీందర్, ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, ఏ. శ్రీనివాసరావు, ఎన్‌సీసీ మాస్టర్ రాజా గౌడ్, వెంకటేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ సేన నాయకుల ముందస్తు అరెస్టులు

**ఇల్లందు అర్బన్, జూలై 16, ప్రభాతవార్త:**



సేవాలాల్ సేన ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సేవాలాల్ సేన నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షుడు అంగోత్ ఆంజనేయులు నాయక్, ఉపాధ్యక్షుడు బానోతు వెంకన్న బాబు నాయక్, జిల్లా నాయకుడు బానోత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ, గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా, మంత్రుల పర్యటనలకు ఆటంకం కలగకుండా ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సేవాలాల్ సేన తరఫున హెచ్చరించారు.

## కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, జూలై 16 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలో గురువారం శాసనసభ్యులు జారే ఆదినారాయణ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా జగ్గారం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన రహ



దారి వద్ద రూ. 25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కల్వర్ట్ పనులకు ఎమ్మెల్యే జారె భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు, గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జారె పట్వారిగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన కాంగ్రెస్ నాయకులు చెలికాని రంగారావు దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రంగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ పర్యటనలో స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అదికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మెచ్చా హౌస్ అరెస్ట్

*దమ్మపేట, జూలై 16 ప్రభాతవార్త:*

బిఆరఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు రైతుల సమస్యలపై నిరసనకు సిద్ధమైన అశ్వారావుపేట నియోజకవర్గ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్‌కు తరలించగా, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును దమ్మపేట మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని అన్నారు. ఉప ముఖ్యమంత్రితో సహా మంత్రుల దండు మణుగూరు వస్తుంటే, రైతుల సమస్యలపై ప్రశ్నిస్తారనే వణుకు ఎందుకు పట్టుకుందని, అధికారంలోకి రాకముందొకటి నెక్కాక రైతుల కష్టాలు అడిగితే పోలీసులతో అరెస్టులు చేయిస్తారా? అంటూ విరుచుకుపడ్డారు. ఓట్లు వేసిన పాపానికి ప్రజలకు మీరు ఇస్తున్న బహుమతి జైలు శిక్షలా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అన్నారు.

## పెంచికలపాడులో సామహిక సీమంతాల వేడుక

*అశ్వారావుపేట అర్బన్, జూలై 16 ప్రభాతవార్త:*

మండలంలోని పెంచికలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సామూహిక సీమంతాల కార్యక్రమం, పాఠశాల విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం పంచాయతీ సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య పాల్గొనగా ముగ్గురు గర్భిణీలకు సీమంతం చేసి పండ్లు, పూలు, పసుపుకుంకుమ, పోషకాహారం అందజేశారు. అదేవిధంగా పెంచికలపాడు, నెమలిపేట అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లలకు పెంచికలపాడులో ఒకేచోట నూతన పాఠశాల యూనిఫాంలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించి, చిన్నారులతో కలిసి భోజనం చేశారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రామాదేవి, కార్యదర్శి బానోత్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## పరిష్కారం కాగల సమస్యలను పెండింగ్‌లో ఉంచొద్దు: ఎమ్మెల్యే జారే

*దమ్మపేట, జూలై 16, ప్రభాతవార్త:*

సానుకూలంగా పరిష్కారమయ్యే ప్రజల సమస్యలను ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశించారు. గురువారం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి 'ప్రజాపా



లన' కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే స్వయంగా అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడారు. అర్జీదారుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని, అనవసరంగా ఫైళ్లను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరక్ష ్యం వహిస్తే సహించేది లేదన్నారు.

## ఓట్లు నమోదులో నిరక్ష్యం చూపకండి

### మండల సమావేశంలో సండ్ర పిలుపు

*తల్లాడ జులై 16: ప్రభాతవార్త*

సర్ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటును విలువలకు అందే విధంగా కార్యకర్తలు నాయకులు గ్రామాల్లో చొరవ చూపాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు గురువారం మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లే కీలకమని ఓట్లు లేకుండా ఏమి చేయలేని పరిస్థితి ఉంటుందని సర్ కార్యక్రమంలో బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులను అందజేస్తున్నారని వాటిని జాగ్రత్తగా నింపి తిరిగి బిఎల్ఓ లకు అందజేయాలని లేనిపక్షంలో ఓటు గల్లంతవుతుందన్నారు ఈ సందర్భంగా బూతులు వారీగా గ్రామాల్లో ఎంతమంది బిఎల్ఓ లకు ఓటర్ ఫామ్ అందజేశారు సంబంధిత శాఖల నుండి వివరాలు సేకరించారు ఈ కార్యక్రమంలో దిరిశాల దాసు రావు డి



వెంకట్ లాల్ తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కర్ణా లక్ష్మారెడ్డి రెడ్డెం నారాయణరెడ్డి సంఘసాని శ్రీను రుద్రాక్ష బ్రహ్మం ఆర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక దశలో కష్టపడితే సత్ఫలితాలు వస్తాయి

### ప్రొఫెసర్ కొమ్మినేని జెర్నీ ఉద్ఘాటన

*తల్లాడ జులై 16: ప్రభాతవార్త*

.. ప్రాథమిక దశలోనే కష్టపడి ఉన్నత ఫలితాలు సాధించవచ్చు అని సౌదీ అరేబియాలో మినిస్ట్రీ ఆఫ్ అయ్యర్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ జెన్నీ కొమ్మినేని అన్నారు గురువారం కుర్నవల్లి జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన జెర్నీ కొమ్మినేని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకోవాల నే ఆలోచన రావాలని ఉపాధ్యాయులకు కూడా బోధించాలని లక్ష ్యం ఉంటే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని గుర్తు చేశారు తాను ఇదే పాఠశాలలో చదివి సౌదీ అరేబియాలో ప్రొఫెసర్గా పనిచేయడం సంతృప్తిగా ఉందని అన్నారు తాను ప్రాథమిక దశలో ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో బోధించే అవకాశం దక్కిందని గుర్తు చేశారు హెచ్ఎం ఝాన్సీ రాణి మాట్లాడుతూ



ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన అవకాశాలు దక్కుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాల్సి న అవసరం ఉందని గుర్తు చేశారు ఈ సందర్భంగా జెన్నిని హెచ్ఎం పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తండ్రి ఆదినారాయణ ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు




## శిధిలావస్థలో షాది ఖానా

*దమ్మపేట రూరల్ జూలై 16 ప్రభాతవార్త :*

ముస్లిం, మైనార్టీల ప్రయోజనాల కోసం నిర్మించిన షాదీఖానా ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకుంది. ఇది నిర్మాణం చేపట్టి సుమారు 40 సంవ



త్సరాలు గడుస్తుంది. శిథిలావస్థకు చేరుకున్న షాదీ ఖానాను తొలగించి క్రొత్తగా నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇక్కడ నివసిస్తున్న ముస్లింలు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడిపేవారు కావడంతో వారికి తోడ్పాటు అందించే క్రమంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టిడిపి ప్రభుత్వంలో అన్ని సదుపాయాలతో షాదీఖానా నిర్మించారు. గతంలో ఫంక్షన్లతో కళతో కనిపించే షాది ఖానా నేడు పిచ్చి మొక్కలు పెరిగి వెల వెల పోతుంది. కాలానికి అనుగుణంగా ఫంక్షన్ హాల్ వంటివి పెరిగిపోయాయి. షాది ఖానా వినియోగం తగ్గింది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న షాది ఖానా తొలగించి కొత్త నిర్మాణం చేపట్టాలని ముస్లిం సోదరులు కోరుతున్నారు.

## పేటలో బిఆరఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

### హేయమైన చర్యగా పేర్కొన్న బిఆరఎస్ నాయకులు

*అశ్వారావుపేట రూరల్, జూలై 16 ప్రభాతవార్త:*

బిఆరఎస్‌పార్టీ ఆధ్వర్యంలో చలో మణుగూరు కార్యక్రమాన్ని అడ్డుకోవడం కోసం ముందస్తు అధికార అండతో అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య అని బిఆరఎస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మణుగూరులో ఉప ముఖ్యమంత్రితో సహా నలుగురు మంత్రులు సీతారామ ప్రాజెక్టు సందర్శనకు వస్తున్న నేపథ్యంలో జిల్లా రైతాంగం పక్షాన నిలబడి, రైతుల సమస్యలపై ప్రశ్నించడానికి, జిల్లా బిఆరఎస్ అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపు నిచ్చారు. కాగా మణుగూరు వెళ్లకుండా స్థానిక నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మండల నాయకులు మాట్లాడుతూ రైతుల తరపున అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా ఇలా ముందస్తు అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. అలాగే మమ్మల్ని అరెస్టులు చేసిన సరే మేము జిల్లా రైతుల తరపున అడిగే ప్రశ్నలకు కచ్చితంగా సమాధానం చెప్పి తీరాల్సిందేనని అన్నారు. ప్రజల పక్షాన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం అని ప్రజాక్షేత్రంలో ప్రజల తరఫున పోరాటాలు ఉధృతం చేస్తాం, అని ఈ అక్రమ అరెస్టులు మాకేమి కొత్త కాదని వారు తెలిపారు. ఈ అరెస్టు కాబడిన వారిలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మండల నాయకులు వెంకన్న బాబు, మందపాటి మోహన్ రెడ్డి, యూఎస్ ప్రకాష్ రావు, సత్యవరపు సంపూర్ణ ఉన్నారు.



## మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగకుండా చూడాలి.

### ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ.

*ఏన్కూరు, జూలై 16, ప్రభాతవార్త :*

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా ఎక్కడ ఆగకుండా చూడాలని అధికారులకు ఖ మ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ ఆదేశించారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని మండల ప్రజా పరిషత్ కా ర్యాలయాన్ని ఆమె సందర్శించారు.కార్యాలయం హాల్



లోజరుగుతున్న మిషన్ భగీరథ ఆపరేటర్ల సర్టిఫికెట్ల వెరిఫి కేషన్ ని అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ పరిశీలించారు.ఆపరేటర్ల ఆధార్ కార్డు..పుట్టిన తేదీ సర్టిఫికెట్లు కరెక్ట్ గా ఉన్నా యా లేదా అని పరిశీలించాలని అధికారులకు ఆమె ఆదేశించారు.ఈ సందర్భంగా వారితో శ్రీజ మాట్లాడుతూ..మి షన్ భగీరథ నీటి సరఫరా సరిగా వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఆపరేటర్లు ఎప్పటికప్పుడు మం చి నీటి సరఫరా నిలిపివేయకుండా చూడాలని ఆమె కోరారు.త్రాగునీటి సమస్యలపై ప్రజలు నుంచి ఫిర్యాదులు రా కుండా..క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు చేరేలా ప్రత్యేక పర్య వేక్షణ ఉండాలని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ,ఎంపీఓ. జీ.వి.ఎస్ నారాయణ,మిషన్ భగీరథ సూపర్ వైజర్ శరత్ పాల్గొన్నారు.

## రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

*కామేపల్లి, జూలై 16 ప్రభాతవార్త:*

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి కోరారు.కెప్టెన్ బంజర గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ అరేమ్ అచ్చమ్మ సారథ్యంలో గురువారం వర్షాభావ పరిస్థితులు, ప్ర త్యామ్నాయ పంటలపై నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.పంట నీటి కుంటలు,వర్షాభావ పరిస్థితుల వలన ప్ర త్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిం చారు.ఆరుతడి పంటలు మినుము, పెస,అలసందలు, నువ్వులు,ఆముదం,పొద్దు తిరుగుడు వంటి పంటలు సాగు చేసుకోవాలని కోరారు.పంట కుంటలపై అవగాహన కల్పిస్తూ లాభాలు,నిర్మాణం గురించి వివరించారు.ప్రభుత్వం రైతుల కోసం ఉచితంగా పంట కుంటల (ఫారం పాండ్స్ ) నిర్మాణానికి అవకాశం కల్పిస్తోందని తెలి పారు.భూమిలో నీటిని నిల్వ చేసుకుని పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందించుకోవడానికి ఈ పథకం ఎంతో ఉపయోగకరం అన్నారు.5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉంటే ఈ పథకానికి అర్హులని తెలిపారు.పంట కుంట నిర్మాణానికి రూ.96,000 వ రకు పూర్తిగా ప్రభుత్వ భరిస్తుందని,పంట కుంటల వల్ల వర్షపు నీరు నిల్వ చేయవచ్చు అని,పంటలకు అవసరమైన సమయంలో నీటిని అందించవచ్చు అని తెలిపారు.చేపల పెంపకం చేపట్టవచ్చు అని, అజోలా సాగు ద్వారా పశువులకు మేత అందించవచ్చు అని వివరించారు.తద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు.అర్హులైన రైతులు గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో ) లేదా ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరెం అచ్చమ్మ, ఉప సర్పంచ్ పవన్ కళ్యాణ్,ఏఈఓ కే.శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రెవిన్యూ ఫారెస్ట్ శాఖల్లో కొరవడిన సమన్వయం

### ఎటూ తేల్చని రెండు శాఖలుమా భూమి కి పరిహారం ఇవ్వాలి

### బాధిత రైతుల గోడుపరిశీలనకు వచ్చిన అసిస్టెంట్ కలెక్టర్

*కారేపల్లి జూలై 16 ప్రభాతవార్త*

భద్రాచలం కొత్తగూడెం రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు సంబంధించి రైతుల వద్ద తీసుకున్న భూముల విషయమై సంబంధిత రెవిన్యూ ఫారెస్ట్ శాఖలో సమన్వయం కొరవడిన క్రమంలో బాధిత రైతులు ఇబ్బందుల పాలవుతున్నారు. రైల్వే లైన్ పనులలో మా భూములు పోయాయని వాటికి నష్టపరిహారం ఇవ్వాలని బాధిత రైతులు అంటున్నారు. గతంలో ప్రభుత్వం



రైతులకు ఆర్ ఓ ఆర్ పట్టాలు ఇచ్చిన క్రమంలో రైల్వే లైన్ కింద సుమారు 20మంది రైతులకు సంబంధించి కొంతమేర భూమి డబ్లింగ్ పనులకు రైల్వే శాఖ వినియోగించుకుంటుంది. అయితే గురువారం రెవిన్యూ శాఖ ఫారెస్ట్ అధికారులు సంయుక్తంగా కలసి ఒడ్డుగూడం చర్లపల్లి గాదేపాడు గ్రామ రైతులను విచారించారు. 67వ సర్వే నెంబరు రిజర్వుడ్ ఫారెస్ట్ లో ఉందని ఫారెస్ట్ అధికారులు తెలపడం వివాదాస్పదంగా మారింది.. రెవెన్యూ అటవీ శాఖ సంయుక్త విచారణ చేసి ఆ భూముల యొక్క హద్దులను పరిశీలించడం జరుగుతుందని రైతులకు తెలిపారు. ఆ ప్రాంతంలో పరిశీలనకు వచ్చిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదా నందన్ త్వరలోనే ఈ యొక్క సమస్యను పరిష్కరిస్తామని భూ నిర్వాసితు రైతులకు తెలిపారు. రికార్డ్స్ పరిశీలించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆ యొక్క భూమిని రైల్వే వారికి ఏ విధంగా కంపెన్సేట్ చేయాలో రూల్స్ ప్రకారం చెబుదామని తెలిపారు. త్వరలోనే పై అధికారులతోటి మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో మాట్లాడి భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

## కామేపల్లి నూతన ఎంపీడీవో ను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

*కామేపల్లి, జూలై 16 ప్రభాతవార్త:*

కామేపల్లి ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.సోమలాల్ ను గురువారం ఎంపిఓ వివిఎస్ శాస్త్రి ఆధ్వర్యంలో మండల పరిధిలోని



పంచాయతీ కార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో టీపీఎస్ సిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఫజల్,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జె.రామ్ లాల్,పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, గోపిక, నాగలక్ష్మి శ్రీ,జి.శంకర్,ఏ. రాంబాబు,సివో లు ఎన్.నరేష్,షాహిని తది తరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ కాలనీలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు

### విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించిన వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్

*వైరా టౌన్ జూలై 16 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు 5ఇందిరమ్మ కాలనీలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ గురువారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించి స్థానికుల



సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంటి పై నుంచి ప్రమాదకరంగా వెళ్తున్న విద్యుత్ వైర్ల తొలగింపు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ లైన్ల నిర్మాణం, నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. కాలనీలో ఎన్ని కొత్త స్తంభాలు అవసరమవుతాయో, ఏయే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనే విషయాలపై అధికారులు అంచనా (ఎస్టిమేట్) సిద్ధం చేశారు.ఈ సందర్భంగా కట్ల సంతోష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కాలనీలో ప్రతి గల్లీకి విద్యుత్ సౌకర్యం కల్పించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షి తమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పరిశీలనలో విద్యుత్ శాఖ డీఈ రమేష్, ఏడీఈ కిరణ్, సబ్ ఇంజనీర్ నరేష్, లైన్ ఇన్స్పెక్టర్ జార్జ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇల్లు

### నిరుపేద కుటుంబాల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యం

### మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తలారి

*కారేపల్లి,జులై 16 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు తో అనేక కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు.సింగరేణి మండల పరిధిలోని కారేపల్లిలో ఇటీవల కొప్పుల లావణ్య బాలకృష్ణల నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా ప్రభుత్వం ఇబ్బందులు పడుతున్న సంక్షేమ పథకాలు అమలు నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం బడుగు బలహీన మధ్యతరగతి వర్గాలకు మేలు చేసే ఎన్నో పథకాలు ఉపయోగకరంగా మారుతున్నాయన్నారు. ఒకేసారి రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతు భరోసా రైతు బీమా వంటి పథకాలను ముందు ఎన్నడూ లేని విధంగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ కుమారి,స్థానికులు పాల్గొన్నారు.



## ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలి.

### ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది.

### బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్తు బాలాజీ.

*ఏన్కూరు,జూలై 16, ప్రభాత వార్త :*

ప్రతి ఓటరు ఓటు హక్కును కాపాడుకోవాలని..నిరక్ష్య్ల చేయరాదని భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్..ఎస్ ఐ ఆర్ ప్రక్రియ అత్యంత కీలకమైందని బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్తు బాలాజీ అన్నారు.మండలంలోని ప్రతి కుటుంబం తమ పేర్లు జాబితాలో ఉన్నాయో..లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన సూచించారు.ప్రజా స్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని..ప్రతి ఓటరు కు ఇచ్చిన ఏన్యుమరేషన్ ఫారాన్ని జాగ్రత్తగా నింపి..ఎన్నికల అధికారులకు..బిఎల్ వో..మరియు పార్టీల బిఎల్ఏ ఏజెంట్ కు ఫారం



అందించాలని ఆయన సూచించారు.ఫారంనింపి ఇవ్వని పక్షంలో ఓటు ఉండదని ఆయన తెలిపారు.ఏ ఒక్కరు ఓటు కూడా మిస్ కాకుండా చూసే బాధ్యతగా మన అందరి పై ఉందని..ఇంటింటికి వెళ్లి ఓటరుకు..కార్యకర్తలు సూచించాలని ఆయన తెలిపారు.ఏమైనా సందే హాలు ఉంటే అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.అధికారులు నిస్పక్షపాతంగా.. పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన కోరారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు**

పెనుబల్లి, జులై 16,ప్రభాత వార్త



అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. గురువారం పెనుబల్లి మండలం ఉప్పల చిలక గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితవాడ కాలనీలో సర్వే నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గాయం తిరుపతిరావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 25 లక్షల డి ఎంఎఫ్టి నిధులతో 2023లో నిర్మాణం చేపట్టి ఇప్పటివరకు పూర్తి చేయలేదు అన్నారు. సకాలంలో నిధులు రాక పనులు ఆపినట్టు సదరు కాంట్రాక్టర్ చెప్తున్నారు అన్నారు. మూడు సంవత్సరాలుగా ఎండకు ఎండి వానకు తడిసి శిథిలావస్థగా మారింది అన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని ఈ భవనం పూర్తి అయితే పేదల శుభకార్యాలకు విద్యార్థుల చదువులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు పేర్కొన్నారు. వీటితోపాటు గ్రామపంచాయతీ ఎన్నికలు నిలుపుదలవడంతో గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని గ్రామానికి రావలసిన కేంద్ర నిధులు నిలిపివేయడం వల్ల అభివృద్ధి జరగడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ళు దాటి నా ప్రజా పాలన దరఖాస్తు దారులకు పెన్షన్ మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో డ్రైనేజీ లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని నిరుపేద కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని ప్రతి పేదవానికి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని కేటాయించాలని భూమి లేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 ఆర్థిక సహాయం చేయాలని ఏజెన్సీ ప్రాంతం కావడం వల్ల పట్టాలు లేక యూరియా రాక చిన్న సన్నకారు రైత లు అవస్థలు పడుతున్నారని వారికి వెంటనే ఆధార్ కార్డు సహాయంతో యూరియా ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చెమట విశ్వనాథం, జొన్నలగడ్డ రమణయ్య, చిల్లిమంత సీతారాములు, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

కల్లూరు, జులై 16, ప్రభాత వార్త

చంద్రుపట్ల గ్రామంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ కుంటల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం అస్థిరంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వరి సాగుతో పాటు పత్తి, పెసర, మినుము, కంది, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.రైతులు మధ్యకాల వ్యవధి గల వరి రకాలను ఎంపిక చేసుకోవడంతో పాటు సాధ్యమైన చోట డైరెక్ట్ సీడ్ రైస్ పద్ధతిని అనుసరించడం ద్వారా నీటి వినియోగం, సాగు ఖర్చులు తగ్గుతాయని వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని, నేల సారాన్ని పెంపొందించేందుకు పచ్చిరొట్ట ఎరువుల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వ్యవసాయ



కుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి అవసరమైన సమయంలో పంటలకు జీవనాధార నీటిని అందించవచ్చని తెలిపారు. అలాగే సూక్ష్మ సేద్య పద్ధతులు, నీటి పొదుపు చర్యలను పాటించడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరిస్తూ పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టి వాతావరణ మార్పుల ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# బోనాలు ఆధ్యాత్మిక సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి హన్మంతరావు**

సత్తుపల్లి జూలై 16 ప్రభాత వార్త





తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారంనాడుగోల్కొండలో శ్రీశ్రీశ్రీ జగదాంబిక అమ్మవారికి బోనం ధూప దీప నైవేద్యం సమర్పించే అంగరంగ వైభవంగా కార్యక్రమం జరిగింది. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాలు ఉత్సవ సమితి నిర్వహించిన కుమ్మర్ల తొలి బోనాల జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు మాజీ మంత్రి వి .హన్మంతరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిసాంప్రదాయాలకు ప్రతీకైనా హైదరాబాద్ గోల్కొండ బోనాలుకుమ్మర్లు అమ్మవారికి సమర్పించే కుమ్మర్ల బోనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక చైతన్యానికి ప్రతికఅని అన్నారు.అమ్మవారి స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించేట్లు శక్తి యుక్తులను సంతరించుకోవాలని మహిళా సాధికారిక ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించే సారదులుగా ఎదగాలనిపిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీమణి శ్రీమతి భట్టి నందిని మాట్లాడుతూఅమ్మవారి దీవెనలతో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కరువు కాటకాలు తీరాలని అన్నారు. అమ్మవారికి తొలి బోనం ఎత్తే కుమ్మర్లు సమాజానికి ఆదర్శంగా నిలవడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమార సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు పత్రికా రచయిత నేదునూరి కనకయ్య అతిథిగాపాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కుమ్మర్ల సామాజిక సాంస్కృతిక ఆధ్యాత్మిక కుమ్మరి వృత్తి నైపుణ్యం కళావైభవాన్నీ చాటడంలో బోనాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అనాదిగా గోల్కొండలో అమ్మవారికి కుమ్మరికొండలో (మట్టికుండలో) అన్నం వండి కుమ్మర్లు అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. మట్టికుండలో బోనం శ్రేష్ఠమైనదని. శాస్త్రీయతకు పర్యావర పరిరక్షణకు ప్రజారోగ్య రక్షణకు దోహద పడుతుందని కనకయ్య అన్నారు.తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాలు ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మగౌరవ భవన్ ఉపాధ్యక్షులు కొల్లూరు అనిల్ కుమార్ మాట్లాడుతూ కుండ సమాజంలో శుభ కార్యక్రమాలకు దర్శనమని "ప్రకృతే పరమాత్మ "అని ప్రకృతిలోని మట్టితో తయారు చేసిన కుండలోనే అమ్మవారికి భోజనం నైవేద్యంగా సమర్పించడం వల్లశుభాలుకలుగుతాయన్నారు .తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి కోశాధికారి దామ సత్యనారాయణ మాట్లాడుతూ కుమ్మర్లను గ్రామ దేవాలయాల్లో పూజారుగా నియమించి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాలు ఉత్సవ సమితి కమిటీ చైర్మెన్ ఆర్ కుమార్, అధ్యక్షులు ఆర్ విజయ కుమార్, ప్రేమ కుమార్ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు కాకులారం శంకర్, రావులకొల్లు ప్రకాష్, కుమ్మరి నరసింహులు, సిలివవేరు లాలయ్య, సహాయ కార్యదర్శి కుమ్మరి రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చంద్రమోహన్, రావులకొల్లు రాంకుమార్ ,దామా నంద కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## యాతాలకుంట టన్నల్ పనుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

కల్లూరు, జులై 16, ప్రభాత వార్త



యాతాలకుంట టన్నల్ పనుల సమీక్ష సమావేశంలో కల్లూరు మున్సి పల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ లతో మరియు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.

## ఖమ్మం మమత మెడికల్ కాలేజీకి శరీర దానం

పెనుబల్లి, జులై 16,ప్రభాత వార్త



పెనుబల్లి మండలం వియం బంజరు గ్రామానికి చెందిన నాగుబండి సుశీల అనారోగ్యంతో మృతి చెందారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వి. యం బంజరు లయన్స్ క్లబ్ సత్తుపల్లి వారు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఖమ్మం మమత మెడికల్ కాలేజీ కి మృతదేహాన్ని తరలించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చెర్పర్సన్ లయన్ ఎస్.కె అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, సెక్రటరీ లయన్ మిట్టపల్లి శ్రీధర్, క్లబ్ బాధ్యులు లయన్ అనుమోలు సాంబశివరావు, లయన్ మిట్టపల్లి నరేంద్ర, సత్తుపల్లి లయన్స్ క్లబ్ బాధ్యులు లయన్ ప్రభాకర్ రెడ్డి, లయన్ ఉమామహేశ్వరరెడ్డి, లయన్ పెనుగొండ రమేష్, లయన్ చల్లగుండ్ల అప్పారావు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఈవి రమేష్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రెసిడెంట్ మిట్టపల్లి నరేంద్ర కుమార్, బాధిత కుటుంబ సభ్యురాలి కుమారుడు నాగుబండి కిషోర్ పాల్గొన్నారు.

## వేంసూర్ చెరువుకు గోదావరి జలాలు

### -రైతుల్లో హర్షం

వేంసూర్,జూలై 16,ప్రభాతవార్త

మండల కేంద్రమైన వేంసూరు లోని పచ్చగన్నేరు కుంటకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఎన్ఎస్‌పీ కెనాల్‌కు వచ్చిన గోదావరి జలాలు,లిఫ్ట్ ద్వారా ఎన్‌టీఆర్ కెనాల్ మార్గంగా గురువారం రోజు చేరాయి.వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పాటు పశువులకు తాగునీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో గోదావరి జలాలు కుంటకు చేరడంతో గ్రామ ప్రజలు,రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ నీటితో కుంట క్రింద ఉన్న ఆయకట్టు రైతులకు,పశువులకు ఎంతో ప్రయోజనం కలగనుంది.నీటి విడుదలకు ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంట క్రింద ఆయకట్టు రైతులు బొంతు.భాస్కరరావు,లిఫ్ట్ చైర్మన్ ఎండీ ఫైజుద్దీన్,మోరంపూడి భాస్కరరావు,జాజిసెట్టి.కోటేశ్వరరావు,లక్ష్మయ్య,రాము,సర్పంచ్ ప్రకృద్దీన్ తదితర రైతులు పాల్గొన్నారు.



## మహిళల అక్రమ రవాణానివారణకు కృషి చేయాలి

**ఏపీఎం రాయల శ్రీనివాసరావు ప్రజ్వల జిల్లా సమన్వయ కర్త సురేష్ కుమార్**

*కూసుమంచి, జూలై 16 (ప్రభాతవార్త)*

: మహిళల అక్రమ రవాణా నివారణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఏపీఎం రాయల శ్రీనివాసరావు అన్నారు. గురువారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో విలేజ్ (వీవోఏ) ఆర్గనైజషన్ అసిస్టెంట్ లకు మానవ అక్రమ రవాణా పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంనందు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి ఏపీఎం మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే మూడవ అతి పెద్ద నేరంగా ఉందన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలను కలిగి ఉన్నవీవోఏలు అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా యుక్త వయసు బాలికలు ప్రేమ పెళ్లి, ఫోన్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. జీవితంపై ఎలాంటి అవగాహన లేక పారిపోవడం, చివరికి మోసపోయి వ్యభిచార గృహాలకు అమ్మబడుతున్నారు. అక్కడ ఎన్నో బాధలు అనుభవించి, వ్యాధులబారిన పడి చివరికి చనిపోతున్నారు. కాబట్టి వారికి ఈ సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఏవైన ఆపద, సమస్యలు ఉన్నట్లు గ్రహిస్తే వెంటనే సంబంధిత అధికారులను గాని, టోల్ ఫ్రీ నంబర్స్ 100, 1098, 181, 1930 లను సంప్రదించాలి అని సూచించారు. అనంతరం సురేష్ కుమార్ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఆడపిల్లల, మహిళల రక్షణ కొరకు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ స్థాపించబడింది. పద్మశ్రీ డాక్టర్. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 35000 మంది అమ్మాయిలను, చిన్న పిల్లలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. ఇందులో పిల్లల, మహిళల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల ద్వారా రిపోర్ట్ చేయడం, ఈ శిక్షణలో అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, లైంగిక వ్యాపారంలో మోసపోతున్న అమ్మాయిల పరిస్థితులు ఎలా ఉన్నాయి, లాంటి వాటిని లఘు చిత్రల ద్వారా, పవర్ పాయింట్ ప్రెజంటేషన్, గ్రూప్ చర్చల ద్వారా నిర్వహించడం జరిగింది. మనం అప్రమతంగా ఉండి సమాజాన్ని చైతన్యం చేస్తే అక్రమ రవాణాను నివారించవచ్చుఅని సూచించారు. అదే విదంగా పాఠశాల, మహిళా సంఘం మీటింగ్ లలో గ్రామస్థాయిలో సమాజ జాగృతి సంఘాలను విద్యార్థి జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి రిపోర్ట్ చేయడం ద్వారా అక్రమ రవాణా నివారించవచ్చు అని అన్నారు. అక్రమ రవాణాకు లేదా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అయినప్పుడు భయపడకుండా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ లో గాని లేదా 100, 1930 టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల మహిళా సంఘం కార్యదర్శి చంద్రకళ, ప్రజ్వల సిబ్బంది భూపాల్, హరీష్ కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ బీ.శ్రీను, కే సుధాకర్, హరికృష్ణ, మంగమ్మ, మెహరున్నిసా బేగం, కూసుమంచి మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు.



## అవెన్యూ ప్లాంటేషన్ పట్ల నిరక్ష్యం చేస్తే సహించం

**ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త :*

అవెన్యూ ప్లాంటేషన్ పట్ల నిరక్ష ్యం చేస్తే సహించమని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు.ప్రతీ రహదారి పచ్చని తోరణాలు గా ఉండాలని ఆయన చెప్పారు.గురువారం చెన్నారం గ్రామంలో అవెన్యూ



ప్లాంటేషన్ మొక్కలకు రక్షణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ ప్రతీ గ్రామ పంచాయతీలో రహదారులకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని ఆయన చెప్పారు. నాటిన ప్రతీ మొక్క ను సంరక్షి ంచేందుకు కంచెను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. మొక్కల పెంపంకం పట్ల నిరక్ష ్యం చేయవద్దని ఆయన చెప్పారు. పచ్చటి చెట్లతో పచ్చని తివాచీల స్వాగతం పలుకుతున్నట్లుగా ప్రతీ గ్రామంలో ఉండేలా కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా నర్స రీలలో మొక్కలకు రక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథక క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు సహకరించండి

**బిజేపీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త*

:సర్ ప్రక్రియ సక్రమంగా అమలు జరిగే విధంగా బిజెపి శ్రేణులు బిఎల్ఓ లకు సహకరించాలని బిజేపీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిన సర్ కార్యక్రమం మండలం లోని వివిధ గ్రామాల్లో అమలు జరుగుతున్న తీరును గురువారం మండల బిజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆయన పర్యటించి పరిశీలించారు. గ్రామాలలో బిఎల్ఓ దగ్గరకు వెళ్లి సర్ కార్యక్రమం వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ శ్రేణులు ప్రతీ ఇంటికి వెళ్లి సర్ పై అవగాహనా కల్పించాలని ఆయన చెప్పారు. ఎవ్వరి ఓట్లు పోకుండా ఎన్యుమరేషన్ ఫారాలు జాగ్రత్తగా నింపి ఆన్లైన్ అయ్యేటట్లు అధికారులతో బిజెపి శ్రేణులు సమన్వయము చేసుకొని పని చేయాలని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీల వారు కావాలని సర్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రతీ కార్యకర్త బూత్ స్థాయిలో ఓటర్ కు అర్ధమయ్యేలా వివరించాలని చెప్పారు. గతంలో 2002 లో సర్ కార్యక్రమం జరిగిందని, ఓటు ప్రక్షాళన కార్యక్రమం వల్ల ఒకటే దేశం ఒకే ఓటు ఉంటుందని ఎవ్వరి ఓటు కారణం లేకుండా తీసివేయరని ఆయన చెప్పారు.ఇది పూర్తిగా ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ లో జరిగే ప్రక్రియ అన్నారు.దీని వల్ల ఓటు మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని, అదే విధంగా 18 సంవత్స రాలు నిండిన వారికి కొత్త ఓటు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంకుడు గుంతలు పరిశీలించిన అడిషనల్ పీడీ

*కూసుమంచి, జూలై 16 (ప్రభాతవార్త) :*

ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భజలాలు పెరుగుతాయని, ప్రతి ఇంట్లో ఇంకుడుగుంత తప్పనిసరిగా నిర్మించుకోవాలని అడిషనల్ పీడీ శిరీష సూచించారు. గురువారం కూసుమంచి మండలకేంద్రంలోని నివాసాలలో ఏర్పాటు చేసుకున్న ఇంకుడుగుంతలను సర్పంచ్ కిష్ణవేణి, ఏపీవో, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ తారాచంద్ తో కలిసి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను గమనంలో ఉంచుకుని ప్రతి ఇంట్లో ఇంకుడుగుంత నిర్మించుకోవాలని కోరారు. ఉపాధి సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి ప్రోత్స హించాలన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలలో, చేతిపంపుల వద్ద కూడా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.






## పంట కుంటలను సద్వినియోగం చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి యం.రాధ వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 16 ప్రభాతవార్త:*

పంట కుంటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ వెల్లడించారు. గురువారం రామచంద్రాపురం, ఆచార్లగూడెం గ్రామాలలో రైతులకు అవగాహన



సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి యం.రాధ మాట్లాడుతూ నూరు శాతం సబ్సిడీ పై పంట కుంటలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కుంటల వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఈ అవకాశంను రైతులు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. అదే విధంగా భూగర్భజలాల నీటి శాతం తక్కువగా ఉన్నందున్న రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన పెసర, కంది, మినుములు, నువ్వులు, కొర్రలు, జొన్నలు వంటి పంటల పై రైతులు దృష్టి సారించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటల ను సాగు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణాధికారులు యం.శివ, దుర్గాభవాని, రైతు ప్రతినిధులు గరిడేపల్లి రామారావు, మాగం సైదులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలే సాగు చేయాలి

**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

*కూసుమంచి, జూలై 16 (ప్రభాతవార్త) :*

మండలంలోని రైతులు వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలే సాగుచేయాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, వర్షాల ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ కాలవ్యవధిలో పండే, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచించిన పెసర, కంది, జొన్న, ఆముదం వంటి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా, వ్యవసాయ భూముల్లో ఫార్మ్ పాండ్లు (వ్యవసాయ నీటి కుంటలు) నిర్మించుకోవడం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని వివరించారు. భూగర్భ జలాల పెరుగుదలకు, నీటి సంరక్షణకు, పంటల స్థిర దిగుబడులకు ఫార్మ్ పాండ్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి జానీ, రైతులు పాల్గొన్నారు.



# విద్యుత్ భద్రతే తొలి ప్రాధాన్యం

**ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డిపుష్కరాలకు సిద్ధం కావాలి**

**విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోండి**

**భద్రాచలంలో మొబైల్ ట్రాలీ డీటీఆర్‌ను ప్రారంభించిన సీఎండీ వరుణ్‌రెడ్డి**



**భద్రాచలం, ప్రభాతవార్త**

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఉద్యోగులు పూర్తి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి సూచించారు. గురువారం భద్రాచలం, మణుగూరు ఈఆర్ఓ కార్యాలయాలను సందర్శించిన ఆయన అనంతరం భద్రాచలం డివిజనల్ కార్యాలయంలో విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. భద్రాచలానికి వచ్చే లక్షలాది మంది భక్తులు, గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే విద్యుత్ వ్యవస్థను పటిష్ఠం చేయాలని, దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే స్పందించేలా మొబైల్ ట్రాలీ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్) వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భద్రాచలంలో మొబైల్ ట్రాలీ డీటీఆర్‌ను ప్రారంభించారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, సీనియారిటీ ప్రకారం అర్హులైన ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్పాట్ బిల్లర్లకు పారితోషిక రేట్లు పెంచడమే కాకుండా అవసరమైతే అదనపు సిబ్బందిని కూడా నియమిస్తామని వెల్లడించారు. భద్రాచలం డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు ప్రొజెక్టర్ ద్వారా సీఎండీకి వివరించారు. అనంతరం గాంధీ పార్కులో సిబ్బందితో కలిసి కర్నాటి వరుణ్ రెడ్డి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. మహేందర్, డీఈ జీవన్ కుమార్, ఎమ్మార్టీ డీఈ వెంకటేశ్వరరావు, ఏడీఈలు, ఏఈలు, కార్మిక సంఘాల నాయకులు, భద్రాచలం డివిజన్‌కు చెందిన విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



## అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలి

**టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై16:**

వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని టీజీఎ న్ పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరులోని 33/11 కేవీ సబ్ స్టేషన్, సబ్ డివిజన్, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయాల పనితీరును, రికార్డులను పరిశీలించి, వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సేవల నాణ్యతను పెంచాలని, వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ జి. మహేందర్, డివిజనల్ ఇంజినీర్ కె. జీవన్ కుమార్, ఏడీఈ డి. ఉమామహేశ్వర రావుతో పాటు మణుగూరు సబ్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలంతా భాగస్వాములు కావాలి

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, జూలై 16 ప్రభాతవార్త**

రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం చుంచుపల్లి మండలం విద్యానగర్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే స్వయంగా ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రజలు ఎన్నికల అధికారులు, బీఎల్ఏలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని, రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జనార్దన్, ఆర్ఐ జి. నరసింహారావు, వీఆర్వోలు బాలాజీ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో రాజకీయ హై ఓల్టేజ్





**ఒకవైపు మంత్రుల పర్యటన,మరోవైపు ప్రతిపక్షం నిరసన**

**డి సి పై నల్లజెండా ఎగరేసిన సర్పంచ్‌లు**

**ఉదయం నుండే బిఆర్ఎస్ నాయకుల అరెస్టుల పర్వం**

**అక్రమ అరెస్టులను ఖండిస్తూ రంగంలోకి సర్పంచ్‌లు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 16:**

అశ్వాపురం మండలంలో సీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వారితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు చలో మణుగూరుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అశ్వాపురంలో రాజకీయ హై వోల్టేజ్ వాతా వరణం ఏర్పడింది. బిఆర్ఎస్ పార్టీ చలో మణుగూరు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయా న్నే స్థానిక పోలీస్ శాఖ బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వాన్ని వారి ఇల్లు వద్ద ముందస్తుగా అదుపులోకి తీసుకొని అశ్వాపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడనుండి భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వాపురం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు,ఉప సర్పంచ్లు, ముఖ్య నాయకులు ఆగ్రహంతో రగిలిపోయారు. ప్రజాస్వామ్యంలో ముందస్తు అరెస్టులు సరికావని మొండికుంట ప్రధాన రహదారిపై నల్ల జెండాల తో శాంతియుతంగా నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బిజీ కొత్తూరు లోని పంప్ హౌస్ డీసీ వద్దకు పాదయాత్రగా చేరుకొని డిసి ని ముట్టడించి డిసి పై అక్రమ అరెస్టులకు నిరసనగా నల్ల జెండాలను ఎగరవేశారు. అక్కడనుండి మారెళ్ళ పాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ర్యాలీగా బయలుదేరారు. విషయం తెలుసుకున్న పోలీ సులు మార్గమధ్యంలో వారిని అడ్డుకొని సర్పంచులను ఉప సర్పంచ్లను ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకొని భద్రాచలం పోలీస్ స్టేషన్కు తరలించారు. ఒక వైపు అధికార పార్టీ మంత్రుల పర్యటన మరో వైపు బిఆర్ఎస్ నిరసనతో అశ్వాపురంలో హై వోల్టేజ్ వాతా వరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పం చులు, మర్రి సంధ్య, ముంద్రు రామకృష్ణ, లకా వత్ రామారావు, కల్లేటి నాగమణి,కోర్సా అలి వేలు, కొండ్రు సోమయ్య, ఉప సర్పంచులు, బొల్లినేని గణేష్,గాడిద మహేష్, చలమల శివారెడ్డి, నాయకులు పాటి మన్మధ రెడ్డి, రామగిరి భాస్కర్,గొర్రె ముచ్చు వెంకటరమణ, పసుల లింగయ్య, తూము కళాధర్, తాటి పాముల రమేష్,బొడ్డోజు రామాచారి,కళ్లెం సత్తిరెడ్డి, దేరంగుల వెంకన్న, నగునూరి దుర్గా, సీతారాములు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**వైరా ఎమ్మెల్యే రాందాస్ మాలోత్ ప్రత్యేక పూజలు**

**దేవాలయ పునర్నిర్మాణానికి రూ.58,116 విరాళం**

**పాల్వంచ టౌన్, జూలై 16 ప్రభాతవార్త**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం సందర్భంగా అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో సువర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హారతి, మంత్ర పుష్పం, నివేదనతో పాటు ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించగా, అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదే రోజు ఉదయం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ మాలోత్ కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన వేదపండితులు, అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి మహాదాశీర్వచనం చేసి శేషవస్త్రాలతో సత్కరించారు. ఇక దేవాలయ పునర్నిర్మాణ పనులకు చుంచుపల్లికి చెందిన భక్తులు పొన్నపు వెంకటసత్యనారాయణరెడ్డి–లక్ష్మీ ్మ దంపతులు రూ.58,116 విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ. విజయ్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ.విజయ్ కుమార్, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.